# జనం రిపోర్టర్

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 169 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 12 - అక్టోంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను.

Janam Reporter

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948


# 5 వేల పాఠశాలలను మూసేసిన కేసీఆర్..

# సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేశారు.

పేదలందరికీ నాణ్యమైన విద్యనందించేందుకే రెసిడెన్షియల్ పాఠశాలలు పెడుతున్నాం.

ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన కేసీఆర్ ఏనాడూ విద్యాభివృద్ధికి కృషి చేయలేదు.

రాష్ట్రాన్ని విద్యా, వైద్య రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని చెప్పాం.



హైదరాబాద్: బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా పాఠశాలలను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూసేయించారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గులో శుక్రవారం రేవంత్ పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

## దసరా ముందు దబిడి దిబిడే..

## 5 రోజులు జాగ్రత్తగా ఉండండి..




2వ

దసరా ముందు భారీ వర్షం దించకొట్టనుందన్నారు.

ఏపీలో రానున్న ఐదు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్నారు.

బంగాళాఖాతంలో 2 తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ

## ఎనిమిదవ రోజుకు చేరుకున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు..




తిరుమల: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఈ రోజు ఉదయం 7 గంటలకు రథోత్సవం జరగనుంది. రాత్రి 7 గంటలకు కల్కి అవతారం అలంకరణలో మలయప్ప స్వామి అశ్వ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అశ్వవాహనంతో శ్రీవారి వాహన సేవలు ముగియనున్నాయి. శనివారం ఉదయం శ్రీవారి వరాహ పుష్కరిణిలో జరిగే చక్రస్నానంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

## జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఇంకా పోనట్లుంది.




2

యాక్షన్ అయితే అనివార్యమని, వైసీపీ వాళ్లు ఏ పుస్తకం పెట్టుకున్నారో వాళ్లకే స్పష్టత లేదని..

చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌కు రెడ్ బుక్‌లో తమ పేరు ఉందో లేదో అనే కంగారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రెడ్ బుక్ యాక్షన్ మొదలైందని ,

## గోదావరి పుష్కరాలకు భారీగా నిధులు



2

ఏపీలో జరిగబోయే గోదావరి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లను విడుదల చేసింది. 2027లో జరగనున్న గోదావరి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## ఏపీకి 100 కోట్లు . తెలంగాణకు గుండు సున్నా



2

గోదావరి పుష్కరాలపై ఎందుకీ వివక్షకేంద్రంపై మాజీ మంత్రి హరీశ్ ఆగ్రహం

ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఏం సాధించలేదు

మరోసారి మొండిచెయ్యి చూపారని విమర్శలు

హక్కుగా రావాల్సిన వాటిపైనా వివక్షలేనా?

# దసరా శుభాకాంక్షలు చెప్పిన

# మాజీ సీఎం జగన్

- అంతిమ విజయం మంచినే వరిస్తుంది
- దేవాలయాల్లో పవిత్రతను కాపాడే బాధ్యత అందరిదీ
- దసరా పండుగ ఘనంగా జరుపుకోవటం కోసం దేశం సిద్ధమైంది.
- ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని జగన్ ఆకాంక్ష



అమరావతి : దసరా పండుగ ఘనంగా జరుపుకోవటం కోసం దేశం సిద్ధమైంది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పండుగను నిర్వహించుకోవటానికి తెలుగు రాష్ట్రాలు కూడా రెడీ అయిన వేళ రాజకీయ రంగ ప్రముఖులు ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు చెప్తున్నారు. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

## లెబనాన్ సరిహద్దులో 600 మంది సైనికులు.. భారత్ ఆందోళన




2వ

- కాల్పుల నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి శాంతి పరిక్షకుల భద్రతపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.
- ' బ్లూ లైన్ వెంబడి భద్రతా పరిస్థిలు వేగంగా క్షీణించటంపై మేం ఆందోళన చెందుతున్నాం.
- ఐక్యరాజ్య సమితికి సంబంధించిన ప్రాంతాల్లో దాడుల ఉల్లంఘనకు పాల్పడవద్దు.

దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలే టార్గెట్‌గా ఇజ్రాయెల్ బలగాలు దాడులు చేస్తున్నాయి. ఇజ్రాయెల్ జరుపుతున్న కాల్పుల నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి శాంతి పరిక్షకుల భద్రతపై

## చైనాకు పాకిస్తాన్ భారీ గిఫ్ట్..



2

తాలిబాన్ పాకిస్థాన్ తీవ్రవాదులు భారీ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు.

ఉగ్రవాదులు, పోలీసు బందోబస్తును కూడా జైలు వ్యాన్‌లో మోహరించారు.

చైనా ప్రధాని కియాంగ్‌కు పాకిస్తాన్ కొత్త గిఫ్ట్ ఇచ్చింది. ఈ రోజు ఉదయం,

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

# స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం

2వ

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన
- విద్యా శాఖను సమూలంగా ప్రక్షాళన చేస్తాం అన్నారు. అందుకే టీచర్ల ప్రమోషన్లు,
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులకు 10వేల కోట్లు ఖర్చు చేయలేదన్నారు.
- నిరుద్యోగ సమస్య పరిష్కారంతో పాటు నాణ్యమైన విద్య,
- 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు మంచి భవిష్యత్ అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్య పరిష్కారంతో పాటు నాణ్యమైన విద్య, నిరుపేదలకు వైద్యం అందిస్తామని మాట ఇచ్చారు.గత ప్రభుత్వం పేద పిల్లలకు విద్యను దూరం చేసే ప్రయత్నం చేసిందన్నారు. రాష్ట్రంలో 5వేల ప్రభుత్వ పాఠశాలలను

## ఏపీ సర్కార్ కు కాసుల పంట-జస్ట్ టెండర్లపైనే ఏకంగా రూ.1300 కోట్లు..!



- రాష్ట్రంలో కొత్త మద్యం విధానం అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం..
- ఎన్ని వేల కోట్లు సంపాదించబోతున్నారనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది.
- వాస్తవానికి రాష్ట్రంలో మద్యం షాపుల లైసెన్స్ ల కోసం ఈ నెల 10 వరకే దరఖాస్తుల గడువు

## నన్ను చంపేస్తారు.. వైసీపీ నేత సంచలన ఆరోపణలు..




2వ

- టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు.
- తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయం మరోసారి వేడెక్కింది.

అనంతపురం, అక్టోబర్ 11: జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయం మరోసారి వేడెక్కింది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దా రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తనను చంపేందుకు ప్రయత్నిస్తున్నారని.. ఇందుకు పోలీసులు కూడా సహకరిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు మరింత రచ్చ చేస్తున్నాయి.

# గోదావరి పుష్కరాలకు భారీగా నిధులు

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీలో జరిగబోయే గోదావరి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. 2027లో జరుగనున్న గోదావరి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2027 జరుగనున్న గోదావరి నది పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం 100 కోట్ల నిధులు విడుదల చేసింది. తూర్పు గోదావరి జిల్లాకు గోదావరి పుష్కరాలు నిర్వహించడం కోసం రూ.100 కోట్ల రూపాయల నిధులు కేటాయింపులు జరిగాయి. 2027లో గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని అఖండ గోదావరి ప్రాజెక్ట్ లో భాగంగా కేంద్రం ప్రభుత్వం తూర్పు గోదావరి జిల్లాకు ఈ నిధులు కేటాయించారు. ఈ దిశగా టూరిజం శాఖ అధికారులు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నం అయ్యారు. ఏపీ మున్సిపల్ మంత్రి నారాయణ నివేదిక కూడా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

# లెబనాన్ సరిహద్దులో 600 మంది సైనికులు.. భారత్ ఆందోళన

మొదటి పేజి తరువాయి

భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. లెబనాన్‌లో ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షణ మిషన్‌లో 600 మంది భారతీయ సైనికులు ఉన్నారు. వీరంతా ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దులో 120 కిలో మీటర్ల బ్లూ లైన్ వెంబడి ఉన్నారు. దీంతో అక్కడి ఉన్న భారత్ సైనిక భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. భారత్ ఓ ప్రకటన విడుదల చేసింది. '' బ్లూ లైన్ వెంబడి భద్రతా పరిస్థితులు వేగంగా క్షీణించటంపై మేం ఆందోళన చెందుతున్నాం. అక్కడ నెలకొన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉన్నాం. ఐక్యరాజ్య సమితికి సంబంధించిన ప్రాంతాల్లో దాడుల ఉల్లంఘనకు పాల్పడవద్దు. యూఎన్ శాంతి పరిరక్షకుల భద్రత కోసం అక్కడ తగిన చర్యలు తీసుకోవాలి' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం ఉదయం ఇజ్రాయెల్ సైన్యం యూఎన్ఐఎఫ్ఐఎల్ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న అబ్జర్వేషన్ టవర్‌పై దాడులు చేశాయి. ఈ దాడుల్లో ఇద్దరు యూఎన్ శాంతి పరిరక్షకులు గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి ఓ ప్రకటనలో పేర్కొంది." అదృష్టవశాత్తూ ఇద్దరు శాంతి పరిరక్షకులు గాయపడ్డారు. వారు చికిత్స కోసం ఆస్పత్రిలో ఉన్నారని తెలిపింది. హిజ్బుల్లా మాజీ చీఫ్ హసన్ నస్రల్లా హత్య తర్వాత ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దులో ఉద్రిక్తత పరిస్థితి పెరిగింది. ఇజ్రాయెల్ సైన్యం ఈ ప్రాంతంలో దాడులు చేయటతో అక్కడే ఉన్న యూఎన్ శాంతి పరిరక్షకులకు ప్రమాదకరంగా మారింది.అయితే.. యూఎన్ఐఎఫ్ఐఎల్ సైనికుల పోస్టులకు సమీపంలో హెజ్‌బొల్లా బలగాలు ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ఆరోపణలు చేస్తోంది.

# జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఇంకా పోనట్లుంది.

మొదటి పేజి తరువాయి

చట్టాన్ని ఉల్లంఘించి ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వాళ్లపై కఠిన చర్యలు ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌కు రెడ్ బుక్‌లో తమ పేరు ఉందో లేదో అనే కంగారు ఉందని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. యాక్షన్ అయితే అనివార్యమని, వైసీపీ వాళ్లు ఏ పుస్తకం పెట్టుకున్నారో వాళ్లకే స్పష్టత లేదని.. కానీ తన నుంచీ ఇన్స్పైర్ అయ్యారని అర్థమైందన్నారు. రాయలసీమ తయారీ రంగానికి, ఉత్తరాంధ్ర సేవా రంగానికి కేంద్రాలుగా మారనున్నాయని, పరిపాలన ఒకే దగ్గర ఉండాలి, అభివృద్ధి వికేంద్రీకరణ అన్ని ప్రాంతాలకు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# దసరా ముందు దబిడి దిబిడే.. 5 రోజులు జాగ్రత్తగా ఉండండి..

మొదటి పేజి తరువాయి

అమరావతి, అక్టోబర్ 11: ఆంధ్రప్రదేశ్‌కు చల్లని కబురు చెప్పింది వాతావరణ శాఖ. ఒకటి కాదు రెండు కాదు.. వరుసగా ఐదు రోజుల పాటు ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. దసరా ముందు భారీ వర్షం దించకొట్టనుందన్నారు. దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తన ప్రభావం కొనసాగుతోందని ఐఎండీ అధికారులు తెలిపారు. సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందన్నారు. దీని ప్రభావంతో ఏపీలో రానున్న ఐదు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. ఐఎండీ ప్రకారం.. కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో భారీ వర్షం కురవనుంది.

కోస్తా ఆంధ్ర ప్రాంతంలో...

అక్టోబర్ 11న భారీవర్షలతో పాటు కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన కుంభవృష్టి పడనుంది. అక్టోబర్ 12న పిడుగులతో కూడిన కుంభవృష్టి.

అక్టోబర్ 13న పిడుగులతో కూడిన కుంభవృష్టి. అక్టోబర్ 14న భారీ వర్షం, పిడుగులతో కూడిన కుంభవృష్టి. అక్టోబర్ 15న అతి భారీ వర్షం తోపాటు పిడుగులతో కూడిన కుంభవృష్టి రాయలసీమ ప్రాంతంలో.. అక్టోబర్ 11న పిడుగులతో కూడిన కుంభవృష్టి. అక్టోబర్ 12న పిడుగులతో కూడిన కుంభవృష్టి. అక్టోబర్ 13న పిడుగులతో కూడిన కుంభవృష్టి. అక్టోబర్ 14న అతి భారీ వర్షాతో పాటు పిడుగులతో కూడిన కుంభ వృష్టి. అక్టోబర్ 15న అతి భారీ వర్షం. ఏపీకి తుపాను గండం.. అరేబియా సముద్రంలో ఒకటి, బంగాళాఖాతంలో 2 తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వీటి ప్రభావం ఏపీలో అధికంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ్టి నుంచి కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు.

# ఏపీకి 100 కోట్లు . తెలంగాణకు గుండు సున్నా

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మరోసారి మొండి చేయి చూపిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఫైర్ అయ్యారు. గోదావరి పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు ?100 కోట్లు ఇచ్చి, తెలంగాణకు మాత్రం గుండుసున్నా మిగిల్చిందని.. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా, రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా సాధించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయిని అన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ ఉండి ఉంటే, ఇలాంటి అన్యాయం జరిగేది కాదని తెలిపారు.

### కేంద్ర బడ్జెట్?లోనూ ఇదే తీరు..

కేంద్ర బడ్జెట్లోనూ తెలంగాణకు సున్నా కేటాయింపులు చేసి, ఏపీకి అడిషనల్ గ్రాంట్ కింద 15,000 కోట్లు ఇచ్చారని హరీశ్?రావు అన్నారు. "ఆంధ్రప్రదేశ్?కు నిధులు ఇచ్చారని మా బాధ కాదు, తెలంగాణకు అన్యాయం జరుగుతోందనేదే మా ఆవేదన అని హరీష్ స్పష్టం చేశారు. నిధుల కేటాయింపులో తెలంగాణకు మొదటి నుండి కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యే చూపుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై ఇంత వివక్ష ఎందుకు? అని ప్రశ్నించారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలని, హక్కుగా రావాల్సిన నిధులను కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# నన్ను చంపేస్తారు.. వైసీపీ నేత సంచలన ఆరోపణలు..

మొదటి పేజి తరువాయి




మరి పెద్దారెడ్డిని ఎవరు చంపాలని చూస్తున్నారు? అసలేం జరిగింది? పూర్తి వివరాలివే.. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. తనను చంపేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. తనకు టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి నుంచి ప్రాణహానీ ఉందన్నారు. సాక్షాత్తూ ఎస్పీ జగదీష్ సహకారంతోనే జేసీ తనను చంపేందుకు కుట్రలు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు కేతిరెడ్డి. ఎన్నికల పోలింగ్ నుంచి ఇప్పటి వరకు పలుమార్లు తనను చంపేందుకు జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రయత్నించారని పెద్దారెడ్డి ఆరోపించారు. తన అన్న కేతిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డిని 2006లో చంపారని.. ఇప్పుడు అదే పద్ధతిలో తనను హతమార్చేందుకు జేసీ కుట్రలు చేస్తున్నారని పెద్దారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. జేసీ గూండాలకు ఎస్పీ జగదీష్ సహాయ సహకారాలు అందజేస్తున్నారంటూ ఆరోపించారు. తనపై ఇప్పుడు మూడు హత్యాయత్నం కేసులు నమోదు చేశారన్నారు. ఎన్నికల సమయంలో సిట్ విచారణ చేసిన ఘటనలపై మళ్లీ కేసులు ఎందుకు నమోదు చేశారో ఎస్పీ జగదీష్ సమాధానం చెప్పాలని పెద్దారెడ్డి డిమాండ్ చేశారు. జేసీ ఆదేశాలతోనే తనను తాడిపత్రికి వెళ్లడానికి ఎస్పీ అనుమతించడం లేదన్నారు. తనకు, తన కుటుంబ సభ్యులకు జేసీ ప్రభాకర్ రెడ్డి నుంచి ప్రాణహానీ ఉందన్నారు. ఎస్పీ అనుమతితో తాడిపత్రి వెళ్లినా.. తన ఇంటిపై దాడి జరిగిందన్నారు. అక్రమ కేసుల్లో తనను వేధిస్తున్నారని, ఎస్పీ జగదీష్ సహకారంతో తనను చంపేందుకు ప్రయత్నిస్తున్నారంటూ పెద్దారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# దసరా శుభాకాంక్షలు చెప్పిన మాజీ సీఎం జగన్

మొదటి పేజి తరువాయి



విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు . తెలుగు రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన విజయ దశమి సందర్భంగా ఆసక్తికర సందేశం ఇచ్చారు. దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని జగన్ ఆకాంక్ష ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలనిరాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్టు వైఎస్ జగన్ పేర్కొన్నారు. కాగా ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విజయ దశమి శుభా కాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అందరం విజయదశమి పండుగ జరుపుకుంటున్నామని, రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

### కనకదుర్గ అమ్మవారికి చీర సారె సమర్పించిన చంద్రబాబు ఫ్యామిలీ

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కనకదుర్గ అమ్మవారికి చీరసారె సమర్పించిన చంద్రబాబు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల శ్రీవారి తరువాత రెండో అతిపెద్ద దేవాలయం విజయవాడ కనకదుర్గమ్మ. దుర్గమ్మను తలచుకున్నా, పూజ చేసినా విజయానికి ఢోకా ఉండదనేది భక్తుల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు. దేవాలయాల్లో పవిత్రతను, ఆధ్యాత్మిక స్ఫూర్తిని పెంచే బాధ్యత అందరిపైనా ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పిన ఆయనవినూత్నంగా ఈ ఏడాది సేవా కమిటీ సభ్యులను నియమించి భక్తులకు సేవలు అందించేలా చేశామని పేర్కొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం

మొదటి పేజి తరువాయి



విద్యా శాఖను సమూలంగా ప్రక్షాళన చేస్తాం అన్నారు. అందుకే టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వంపై నమ్మకం కలిగించాం అన్నారు. కేసీఆర్ 22లక్షల కోట్ల బడ్జెట్ ను ఖర్చు చేసి.. 7 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులకు 10వేల కోట్లు ఖర్చు చేయలేదన్నారు. పేదలకు విద్యను దూరం చేయాలన్న కుట్రతోనే కేసీఆర్ 5వేల ప్రభుత్వ పాఠశాలలు మూసేశారన్నారు.పేదలకు విద్యను చేరువ చేసేందుకే మేం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. 1972 పీవీ నర్సింహారావు రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని తీసుకొచ్చారు. పీవీ దార్శనీక ఆలోచనతో బుర్రా వెంకటేశం లాంటివారు ఐఏఎస్ స్థాయికి ఎదిగారన్నారు. గత ప్రభుత్వం పేదలకు విద్యను అందించేందుకు.. మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టలేదన్నారు. కానీ మేం చేస్తుంటే తప్పుపడుతున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే నాకు గౌరవం ఉందన్నారు. ఆయన ఏ రాజకీయ పార్టీలో ఉన్నా నాకు అభ్యంతరం లేదన్నారు. కానీ కోట్లాది రూపాయలతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తుంటే ఎందుకు తప్పుపడుతున్నారు? ఏ దొరలు పేదలకు విద్య, వైద్యం దూరం చేశారో... ఆ దొరల పక్కన చేరి బలహీన వర్గాలకు మంచి చేస్తే విమర్శిస్తున్నారు. కేసీఆర్ చెప్పినట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీలు గొర్రెలు, బర్రెలు కాసుకుని బతకాలా? మేం అధికారంలోకి రాగానే 90రోజుల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించాం అన్నారు. నిన్న 11వేల మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందించాం..కుల మతాల మధ్య వైషమ్యాలు తొలగొంచడం మా విధానం.కానీ వాళ్ల కుటుంబ సభ్యులే రాజ్యాలు ఏలాలనేది కేసీఆర్ విధానం అన్నారు . ఏం? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలి కానీ... పేదల పిల్లలు బర్రెలు, గొర్రెలు కాసుకోవాలా? బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించినన పార్టీ కాంగ్రెస్..కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అన్ని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆరెస్ కు గుండు సున్నా ఇచ్చినా వారికి జ్ఞానోదయం కాలేదు. వాళ్లకు జ్ఞానోదయం కాకపోయినా ఫరవాలేదు... మా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఏమైందో అర్థం కావడం లేదన్నారు. పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమి, పైసలు ఉన్నయ్ కానీ.. పిల్లలకు బడికి మౌలిక వసతులు కల్పించాలన్న ఆలోచన ఆయనకు రాలేదన్నారు .ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వేరుగా ఉంటే వారి మనసుల్లో విషం నిడుతుతుంది అందుకే కుల మతాలకు అతీతంగా కలిసి ఉండాలనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.

# చైనాకు పాకిస్థాన్ భారీ గిఫ్ట్..

మొదటి పేజి తరువాయి

చైనా ఇంజనీర్లను చంపిన ఇద్దరు ఉగ్రవాదులను పాకిస్థాన్‌కు రాకముందే జైలుకు తరలించే పేరుతో..పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్ఐ సినిమా శైలిలో వారిని హతమార్చింది. అయితే వారితో పాటు ప్రయాణిస్తున్న ఇతర జైలు వ్యాన్‌లో కూర్చున్న పోలీసు అధికారులు, ఇతర ఉగ్రవాదులందరూ దాడి నుంచి బయటపడ్డారు. జూలై 14, 2021న పాకిస్థాన్‌లోని దాసులో చైనా ఇంజనీర్లతో నిండిన బస్సుపై టెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ తీవ్రవాదులు భారీ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు.

### "మహాయుతి"లో లుకలుకలు.. కేబినెట్ నిర్ణయాలపై అజిత్ పవార్ అసంతృప్తి..

ఈ ఆత్మాహుతి దాడిలో నలుగురు చైనీస్ ఇంజనీర్లు సహా 12 మంది చనిపోయారు. ఈ ఘటన తర్వాత పాకిస్థాన్‌పై చైనా తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. చైనా వ్యతిరేకతకు భయపడి, పాక్ పరిపాలన ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇద్దరు ఉగ్రవాదులను అరెస్టు చేసింది. ముహమ్మద్ హుస్సేన్, అతని సహచరుడు, అయాజ్ అలియాస్ జహాంజేబ్‌ను అరెస్ట్ చేసింది. విచారణ జరిపింది. 2022లో కోర్టు వారిద్దరికీ మరణశిక్ష విధించింది. అరెస్టు చేసిన తర్వాత ఈ ఇద్దరు ఉగ్రవాదులను వేర్వేరు జైళ్లలో ఉంచారు.




అక్టోబర్ 30 నుంచి 'లక్కీ భాస్కర్' ప్రీమియర్ షోలు

తాజా పరిణామాల ప్రకారం ఈ ఇద్దరు ఉగ్రవాదులను ఈ ఉదయం సాహివాల్‌లోని హై సెక్యూరిటీ జైలుకు తరలించారు. వీరితో పాటు మరికొందరు ఉగ్రవాదులు, పోలీసు బందోబస్తును కూడా జైలు వ్యాన్‌లో మోహరించారు. పాకిస్థాన్ పోలీసుల కథనం ప్రకారం.. ఈ జైలు వ్యాన్‌పై ఉగ్రవాద సంస్థ తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో చైనా ఇంజనీర్లను హతమార్చిన ఉగ్రవాదులిద్దరూ హతమయ్యారు. కాగా..వారితో పాటు ప్రయాణిస్తున్న ఇతర జైలు వ్యాన్‌లో కూర్చున్న ఇతర ఉగ్రవాదులు, పోలీసులకు ఎలాంటి గాయాలు కాలేదు. దాడి చేసిన వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. కానీ ఇది పాక్ చైనాకు ఇచ్చిన గిఫ్ట్ అని అందరూ అభిప్రాయపడుతున్నారు.

# ఏపీ సర్కార్ కు కాసుల పంట-జస్ట్ టెండర్లపైనే ఏకంగా రూ.1300 కోట్లు..!

మొదటి పేజి తరువాయి

ఏపీ ప్రభుత్వానికి దసరా వేళ కాసుల పంట పండింది. మద్యం షాపుల టెండర్ల ప్రక్రియలో తొలి అంకంలోనే ఏకంగా రూ.1300 కోట్ల ఆదాయం సంపాదించింది. ఇవాళ్టితో మద్యం షాపుల టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది. ఈ నెల 14న మద్యం షాపుల కోసం వేలం నిర్వహిస్తారు. దీంతో టెండర్ల దశలోనే రూ.1300 కోట్లు సంపాదిస్తే ఇక వేలంలో ఎన్ని వేల కోట్లు సంపాదించబోతున్నారనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. ఈసారి ఏపీలో మద్యం షాపులకు ఎక్కడా లేని డిమాండ్ నెలకొంది. రాష్ట్రంలో కొత్త మద్యం విధానం అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం.. మద్యం షాపుల లైసెన్స్ ల కోసం టెండర్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ నెల 1న ప్రారంభించిన దరఖాస్తుల ప్రక్రియ ఇవాళ సాయంత్రం ముగియనుంది. సాయంత్రం 7 గంటల వరకూ ఆన్ లైన్ లో టెండర్ దరఖాస్తులు సమర్పించేందుకు వీలుందని అధికారులు ప్రకటించారు. ఇప్పటివరకూ 3396 మద్యం షాపుల టెండర్ల కోసం 65424 దరఖాస్తులు వచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇవాళ సాయంత్రం గడువు ముగిసిన తర్వాత వీటి సంఖ్య మరింత పెరగనుంది. ఇప్పటికే వీటి ద్వారా రూ.1300 కోట్లు ఆర్జించిన ప్రభుత్వం.. ఇవాళ రాత్రి కల్లా మరింత ఆదాయం సంపాదించబోతోంది. రాత్రి 7 గంటల కల్లా క్యూలైన్ లో ఉన్న వారికి మాత్రమే టెండర్ దరఖాస్తు దాఖలుకు అవకాశం కల్పించనున్నారు. ఈసారి ఏపీతో పాటు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి కూడా దరఖాస్తులు వచ్చాయి. వాస్తవానికి రాష్ట్రంలో మద్యం షాపుల లైసెన్స్ ల కోసం ఈ నెల 10 వరకే దరఖాస్తుల గడువు ఉంది. 11న మద్యం షాపుల టెండర్ల వేలం నిర్వహించి 12 నుంచి కొత్త విధానం అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావించింది. కానీ



అనూహ్యంగా పెరిగిన డిమాండ్ తో టెండర్ల దాఖలు గడువును ఇవాళ్టి వరకూ పెంచడంతో పాటు వేలం తేదీనీ 14కు మార్చింది.

# 5 వేల పాఠశాలలను మూసేసిన కేసీఆర్.. సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు

ఈ సందర్భంగా కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. "దసరా నాలుగు కోట్ల ప్రజలకు సుఖ శాంతులు ఇవ్వాలని కోరుకుంటున్న. ప్రభుత్వం ఏర్పడిన రోజునే వాగ్దానం చేశాం. రాష్ట్రాన్ని విద్యా, వైద్య రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని చెప్పాం. బీఆర్ఎస్ సర్కార్ ఐదు వేల పాఠశాలలను మూసివేసి.. అణగారిన వర్గాలకు విద్యకు దూరం చేసింది. అందుకే ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్యను అందించాలని అనుకున్నాం. అందుకే విద్యా శాఖలో సంపూర్ణంగా మార్పులు చేశాం. కోరుకున్న విధంగా బదిలీలు జరిపాం. ఏ చిన్న పొరపాటు లేకుండా 21 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి ఇచ్చాం. అధికారులతోనే ఇది సాధ్యపడింది. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన కేసీఆర్ ఏనాడూ విద్యాభివృద్ధికి కృషి చేయలేదు. పేదలు చదవకూడదన్నది వారి ఉద్దేశం. నరసింహారావు 1971 లో గురుకుల విద్యా వ్యవస్థను తెచ్చారు. అందులో చదివిన ఎంతోమంది నిరుపేదలు పెద్ద పెద్ద స్థానాల్లో ఉన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన గురుకులాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా. కనీస వసతులు కల్పించలేదు. ఈ విషయాలు నగ్న సత్యాలు. వీటిని బీఆర్ఎస్ నేతలు తప్పుబడుతున్నారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే నాకు గౌరవం.. మీరు ఎక్కడ ఉంటారో మీ ఇష్టం. కానీ మీరు కూడా పేదలకు విద్య అవసరం లేదని అనుకుంటున్నారా. బీసీ, ఎస్సీ, ఎస్టీలు.. కుల వృత్తులకే పరిమితం కావాలా. పిల్లలకు చదువు చెప్పడం, పేదలకు వైద్యం అందించడం మా విధానం. మీ విధానం, మీరు సీఎం కావడం, కొడుకు, అల్లుడిని మంత్రిని చేయడం, మరొకరిని ఎంపీని చేయడం. వాళ్లందరినీ ఓడించినా బుద్ధి మారలేదు. పేదలందరికీ నాణ్యమైన విద్యనందించేందుకే రెసిడెన్షియల్ పాఠశాలలు పెడుతున్నాం. బీఆర్ఎస్ నేతలకు వారి పార్టీ కార్యాలయాలకు భూమి ఉంటుంది కానీ, బడులు కట్టడానికి భూమి, నిధులు ఉండవు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలుంటే వారిలో కల్మషాలు పెరగవచ్చు. కనుక అందరినీ ఒకే దగ్గర చదివిస్తే సోదర భావం పెరుగుతుందని ఇలాంటి సమీకృత పాఠశాలలను కట్టాలనే ఆలోచన వచ్చింది" అని రేవంత్ పేర్కొన్నారు.



# వైసీపీ ప్రభుత్వం అవినీతిలో విప్లవం సృష్టించింది..

గత వైసీపీ ప్రభుత్వం అవినీతిలో విప్లవం సృష్టించిందని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. అత్తారింటికి దారేది తరహాలో రాష్ట్రంలోని సంపద అంతా తన ఇంటికి వచ్చేలా గత పాలకులు ప్రణాళికలు రచించుకున్నారని ఎద్దేవా చేశారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ మొదటి అంతస్తులోని తన కార్యాలయంలో శుక్రవారం నాడు మంత్రి పార్థసారథి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తన చాంబర్ పనులు పూర్తికాకపోవడంతో తాత్కాలిక చాంబర్‌లో విధులు నిర్వహించారు. తాజాగా చాంబర్ పనులు పూర్తవ్వడంతో ఇవాళ కొత్త చాంబర్‌లోకి మారారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పరిపాలనలో చేసిన తప్పులను ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతున్నారని తెలిపారు. వంద రోజుల పాలనలో ఇబ్బందులున్నా అనేక సంక్షేమ పథకాలను



సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సత్తా చాటేలా ఒకే రోజులో 60 లక్షలకు పైగా పింఛన్లు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుదే అని తెలిపారు. గత ప్రభుత్వం అన్నింటిపైనా రంగులు, బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల సొమ్మును జాగ్రత్తగా కాపాడుతుందని తెలిపారు.

# దుర్గతులను పారదోలు దుర్గమ్మ

-తొమ్మిదో రోజు శరన్నవరాత్రి మహోత్సవాలు

-అనసాగరం లో ఘనంగా దేవీశరన్నవరాత్రులు - అన్నసమారాధన

-కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : 'దుష్టుడైన మహిషాసరుడిని అంతమొందించిన భీకర శక్తి స్వరూపిణి మహిషాసుర మర్థిని రూపంలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఎనిమిది భుజములు.. అష్ట ఆయుధాలు... సింహవాహినిగా.. రౌద్ర రూపంలో వున్న అమ్మవారిని దర్శించుకుంటే.. శత్రు భయం వుండదని భక్తుల విశ్వాసం. కాగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ శివారు అనాసాగరం లో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అమ్మవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేతలతో కలిసి అన్నదానం చేపట్టారు.

# రక్తదానం ఇచ్చి ప్రాణాలను కాపాడండి

# ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు . శుక్రవారం స్థానిక రజక బజార్ లో అనింధ్య ఉత్సవ కమిటీ సహకారంతో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువతకు పండ్లు, జ్యూస్, సర్టిఫికెట్లును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం శిబిరాలను ఏర్పాటు చేయడం వలన బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. రక్తదానం చేయడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు కూడ రావాని చెప్పారు. రక్త దానం చేసేందుకు స్వచ్ఛందగా రావడం సంతోషకరమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. గర్భిణులకు, బాలింతలకు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్త చాలా అవసరం ఉంటుందని చెప్పారు. అలాంటి వారికి అప్పన్న హస్తం ఇచ్చేందుకు దోహదపడుతాయాని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం నుండి యువకుడు మృతి



రేపల్లె (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : రోడ్ మార్జిన్ మీద కూర్చున్న కూర్చున్న ఓ యువకుడ్ని ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి ఢీకొనడంతో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు నగరం వైద్యశాలకు తరలించగా అప్పటికే తాడివాక దుర్గాప్రసాద్ మృతిచెందినట్లు వైద్యులు తెలియజేశారు దీంతో మృతుని భార్య దీపిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సుమారు రెండున్నర గంటల సమయంలో తాడివాక వారి పాల్లెం గ్రామానికి చెందిన తాడివాక దుర్గాప్రసాద్ తండ్రి కృష్ణమూర్తి వయసు 41 సంవత్సరాలు తన పొలంలో కలుపు మొక్కలు తీయిస్తూ రోడ్డు మార్గిన్లో కూర్చుని ఉండగా 5091 మోటార్ సైకిల్ డ్రైవర్ తన వాహనమును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ కూర్చున్న వ్యక్తిని గుద్దగా సదరు దుర్గాప్రసాద్ గాయాల పాలై నగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ గారు చనిపోయాడని నిర్ధారించినారు సదరు సంఘటనపై మృతుని భార్య తాటిపాక దీపిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించారు

# బాలికా సంరక్షణ తో ఆరోగ్యవంతమైన సమాజం స్థాపించవచ్చు.



బాపట్ల (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : సమ సమాజ స్థాపనకు బాలిక విద్య తోడ్పడుతుందని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావుఅన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కర్లపాలెంలో స్థానిక లంకలో పై ఉన్న గిరిజన బాలికలకు నోటు పుస్తకాలు ఆహార పదార్థాలు అందించారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజానికి అందరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమాలు పాల్గొన్న పరమానంద కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టడానికి అందరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నోటుపుస్తకాలు, పెన్సిల్లు, పెన్నులు, రొట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పోలీస్ రావు, వైస్ చైర్మన్ పరమానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమం సందర్భంగా బందోబస్తు ఏర్పాటు....

పార్కింగ్ స్థలాలు, మీటింగ్, భోజన ఏర్పాటు ప్రాంతాల పరిశీలన....

-పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వరి చర్చి వారి ఆధ్వర్యంలో తేది :16,17 లలో 50 రోజుల దినముల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు, ఇతర రాష్ట్రాలు ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు సుమారు ఒక లక్ష యాభై వేల మంది పైగా పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ , మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ లతో కలిసి భద్రత ఏర్పాట్లు , బందోబస్తు ఏర్పాట్లు, హెవీ వెహికల్ పార్కింగ్ స్థలాలు, వివిఐపి వెహికల్ పార్కింగ్ స్థలాలు, భోజన ఏర్పాటు స్థలాలు, సభ వేదికలను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు ఒక లక్ష 50 వేల పైగా భక్తులు, ప్రజలు పలు ప్రాంతాల నుండి ప్రార్థనలకు, సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు , సాధారణ వాహన దారులకు ఎటువంటి ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా సజావుగా సాగేలాచూడాలని, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి పూర్తిస్థాయిలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై, పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండాపార్కింగ్ స్థలాలు, మీటింగ్, భోజన ఏర్పాటు ప్రాంతాల భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ఎఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, మందమర్రి సిఐ శశి ధర్ రెడ్డి , ఆర్ఐ వామన మూర్తి, కాసిపేట్ ఎస్ఐ ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా ప్రజలకు, పోలీసులకు విజయ దశమి శుభాకాంక్షలు తెల్పిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : బాపట్ల జిల్లా ప్రజలందరికీ పోలీసు అధికారులు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ గారు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి అన్ని రంగాల్లో అందరికి విజయం చేకూరాలని, సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. దసరా వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీస్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పటుచేశామన్నారు. దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే అమ్మవారి ఆలయాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకొని ఆ ప్రదేశాల పై నిఘా ఉంచి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.

# భాణసంచా దుఖనాలకు అనుమతులు తప్పనిసరి

సిఐ ఖాజావలి ఎస్సై టి. శ్రీరామ్



కనిగిరి (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : ప్రకాశం జిల్లా ఎస్పీ గారి ఆదేశాలు మేరకు కనిగిరి సీఐ సిఐ ఖాజావలి ఎస్సై టి. శ్రీరామ్లు రాబోవు దీపావళి పండుగకు సంబంధించి బాణసంచా దుకాణదారులకి శుక్రవారం సిఐ కార్యాలయం ఆవరణలో తగు సూచనలు ఇవ్వడం జరిగింది.దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు ముందుగా పోలీసు, ఫైరు, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ నుండి తగు పర్మిషన్లు తీసుకొని దుకాణాన్ని ఏర్పాటు చేసుకోవాలని వారు తెలిపారు.అనుమతులు లేకుండా ప ఇళ్ల వద్ద బాణసంచాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగకు ముందే ముందస్తుగా ఎటువంటి బానిసంచాను తీసుకుని వచ్చి గూడెంలలో మరియు ఇళ్లల్లో భద్రపరుచుకోవడం నేరమ్మన్నారు.వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేసే క్రమంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# దేవదేవుడైన శ్రీ అనంతపద్మనాభ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : ఆలంపల్లి లోని ప్రాఖ్యత దేవాలయం శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి బ్రహ్మోత్సవల సందర్బంగా పెరుగుబసంతం వేడుకనీ పురస్కరించుకొని వికారాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి.చిగుళ్ల పల్లి.మంజులరమేష్ అందుబాటులో లేకపోవడం వలన వికారాబాద్ మున్సిపల్ తరపున అధికారికంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ. అర్ధ.సుధాకర్ రెడ్డి సతీసమేతంగా లక్ష్మిఅనంతపద్మనాభ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు అదేవిదంగా అర్ధ.సుధాకర్ రెడ్డి కుటుంబం తరపున అనవయితీగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది ఈ సందర్బంగా గరుడవాహనంపై ఊరేగుతున్న స్వామివారి పల్లకిసేవలో పాల్గొనడం జరిగింది ఈ సందర్బంగా వికారాబాద్ పట్టణనికి చెందిన పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిషాసుర మర్దని అలంకరణలో వడ్ల పూలమాంబ అమ్మవారు



రేపల్లె (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని పట్టణ మరియు మండలంలోని అన్ని దేవాలయాలను విద్యుత్ దీపాలతో శోభయమానంగా అలంకరించారు శుక్రవారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో వేంచేసియున్న వడ్ల పో లమాంబ అమ్మవారి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహానికి మహిషాసుర మర్దని అలంకరణ చేశారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు తీర్థ ప్రసాదాలను సేకరించారు అలాగే పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం గ్రామదేవత బూర్గులమ్మ అమ్మవారి దేవాలయం రైలు పేటలోని శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి దేవాలయం మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం ఇసుకపల్లిలోని శ్రీ భ్రమరాంబ చిన్న మల్లేశ్వర స్వామి వారి దేవాలయం లక్ష్మీ టాకీస్ సెంటర్ లో ఉన్న శారదాంబ దేవాలయాల్లో అమ్మవార్లకు మహిషాసుర మర్దని అలంకరణ చేశారు ఈ సందర్భంగా ప్రజలు భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు తీర్థప్రసాదాలను సేకరించారు

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా"అంతర్జాతీయ బాలికల"దినోత్సవం



పీలేరుపాడు (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా వేలేరుపాడుబీమండల కేంద్రంలోనీ ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్వాడి సిబ్బంది సమక్షంలో "అంతర్జాతీయ బాలికల దినోత్సవ"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి వివిధ శాఖలలో పని చేస్తున్న మహిళలు ఉద్యోగస్తులంత పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళలు బాలికల దినోత్సవాన్ని గురించి మాట్లాడుతూ చిన్న పిల్లలు అయిన బాలికల సమాజంలో జరిగే ఆడపిల్లల పట్ల వివక్షత వారి పట్ల అనైతిక పరిస్థితులు మరియు ఆరోగ్య పరిరక్షణ "బాడీ టచ్"అవగాహన గురించి చెప్పడం జరిగింది.బాలికలకు విపత్కర పరిస్థితులు వస్తే తమను తాము ఎలా కాపాడుకోవాలో వారి భద్రత పరిరక్షణ,బాల్య వివాహాలు నిర్మూలన,బాల్య వివాహాల వలన జరిగే నష్టాలు, ఆడ పిల్లలు చదువు కుంటే కలిగే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మయూరి,హెల్త్ డాక్టర్ అగత, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,ఉపాధి హామీ సిబ్బంది, విర్వోలు,పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ: ఆకుల బాబు



నార్పల, (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : స్థానిక టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) పంచాయతీ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు దసరా పర్వదినం సందర్భంగా నూతన దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆకుల బాబు మాట్లాడారు.. తక్కువ వేతనంతో పనిచేస్తూ గ్రామ పారిశుద్ధ్యం కోసం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల జీవితాల్లో దసరా పర్వదినం సుఖసంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతకు మునుపు స్థానిక తిక్క స్వామి, శ్రీ చక్ర శ్రీనివాసుని ఆలయాల్లో ఆకుల బాబు దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సాలెహ, వార్డ్ మెంబర్ కొత్త మిద్దె నాగభూషణం, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చక్ర శ్రీనివాసుని బ్రహ్మోత్సవాల్లో వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి



నార్పల (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : మండల కేంద్రంలో వెలసిన శ్రీ చక్ర శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు గత వారం రోజులుగా వైభవోపేతంగా జరుగుతున్నాయి. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ చక్ర శ్రీనివాసుని 8వ రోజు బ్రహ్మోత్సవాల్లో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, చిన్న పిల్లల వైద్య నిపుణులు శ్రీకాంత్ రెడ్డి హాజరై, శ్రీ చక్ర శ్రీనివాసుని బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిక్క స్వామి ఆలయం లోనూ, శ్రీ చక్ర శ్రీనివాసుని ఆలయంలోనూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీనివాసుని రథానికి పూజలను, అఖండ జ్యోతిని వెలిగించి మొక్కులను అనంత వెంకట్రామిరెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి చెల్లించుకున్నారు. శ్రీనివాసుని రథాన్ని కొన్ని అడుగులు ముందుకు లాగి శ్రీ చక్ర శ్రీనివాసుని గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. శ్రీనివాసుని రథోత్సవం గ్రామ ప్రధాన వీధిలో భక్తాదుల సందర్శన చేస్తూ ముందుకు సాగింది. శ్రీ చక్ర శ్రీనివాసుని గ్రామోత్సవంలో భక్తాదులు విశేషంగా పాల్గొని ఫల పుష్పాలు సమర్పించి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు వేదాంతం నాగరత్నమ్మ, గ్రామ ఉపసర్పంచ్ గవ్వల శ్రీరాములు, తుంపెర పక్కిరెడ్డి, మదమంచి ప్రతాప్ చౌదరి, గవ్వల సుబ్బయ్య, నారాయణప్ప, రేకులకుంట గోపాల్ రెడ్డి, ముచ్చుకుంటపల్లి వెంకట నారాయణ రెడ్డి, బాలనాగి బయన్న, బొందలవాడ రంగయ్య, బండ్లపల్లి హనుమంత రెడ్డి, ముని రెడ్డి, కాంట్రాక్టర్ నాగరాజు, గూగూడు శివశంకర్ రెడ్డి, పల్లె భాస్కర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, వేదాంతం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లి లో దుర్గ మాత దీక్షాపరులకు అన్నప్రసాద కార్యక్రమం

-పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.



జూలపల్లి, (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : జూలపల్లి మండల కేంద్రంలో దుర్గామాత మండపం వద్ద పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం దుర్గామాత దీక్షపరులకు రఘువీర్ సింగ్ నివాసంలో అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు భక్తులు కొంజర్ల వెంకటయ్య, బండి రాజిరెడ్డి, మల్లెత్తుల కనకయ్య, చిట్టిమల్ల కుమార్, అందె శివప్రసాద్, ఉపేంద్రాచారి, భాను ప్రసాద్, మేర శ్రీను, పొలగాని సతీష్, పాటకుల అనిల్, గ్యాస్ వెంకన్న, మద్దపల్లి శ్రీనివాస్, బాణాల కొంరయ్య, వేంసాని కొంరయ్య, అమరగాని శ్రీకాంత్, తుమ్మ సతీష్, నాడెం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మినిస్టర్ క్వార్టర్స్ లోని తెలంగాణ శాసన సభాపతి స్పీకర్ నివాసం లో ఆయుధ పూజ లో పాల్గొన్న భీమ్ భరత్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : ఉదయం తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వగృహం లో దుర్గా దేవి ఆయుధ పూజలు నిర్వహించారు వీరితో పాటు గా పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ మరియు ఓ ఎస్ డీ వెంకటేశం , రఘుపతి రెడ్డి , మరియు నవాబ్ పేట మండల అధ్యక్షులు వెంకటయ్య , సీనియర్ నాయకులు ,వారి స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.

# శ్రీ వాసవి మాత ను దర్శించుకున్న ఎం ఎల్ ఏ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి



నందలూరు, (అక్టోబర్ 11 జనం రిపోర్టర్) : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ని రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి దసరా పండుగను పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం నాడు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చండీ హోమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా





ఆకేపాటి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆ వాసవి మాత ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, అందరూ ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, మండల మాజీ కన్వీనర్ సిద్ధవరం గోపిరెడ్డి, గడికోట వెంకటసుబ్బారెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, గీతాల నరసింహారెడ్డి, సోమిశెట్టి ప్రభాకర్, నడివీధి సుధాకర్, అరిగె హరిబాబు, సునీల్ రెడ్డి, ఆనాల మధు యాదవ్, ఉప సర్పంచ్ ఇబ్బు, ముమ్మడిశెట్టి సుధాకర్, మోషే, మైనారిటీ నాయకులు షేక్, షబ్బీర్, పనతల గంగయ్య,పెనుబాల నాగసుబ్బయ్య, కాకిచంద్ర, విజేయుడు, స్వామియేలుమలై, ఎముక దుర్గయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కేరళ వివేకనంద కాలేజీ ఎన్నికల్లో
# ఏబీవీపీ పై ఎస్ ఎఫ్ ఐ ఘనవిజయం




అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** అమరచింత మండలం పరిధిలో జిఎస్ భవనంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేరళ కుండ కులంలో విజయం సాధించిన సందర్భంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు కె రాఘవ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ వివేకానంద కలశాల ఏబీవీపీ శంఖానికి ముగింపు పలికిన ఎస్ఎఫ్ఐ. అని అన్నారు మార్పు కోసమే ఎస్ఎఫ్ఐ సంఘం విజయాన్ని అందించిన విద్యార్థులు 22 ఏళ్లగా ఏబీవీపీ కంచుకోటగా ఉన్న వివేకానంద కళాశాలలో చిత్తుగా ఓడించిన ఎస్ఎఫ్ఐ సంఘం అని అన్నారు. విద్యార్థుల సమస్యల పైన పోరాటం చేసి సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు స్పష్టంగా అర్థమైనది. వివేకానంద కాళాశాలలో ఎస్ఎఫ్ఐ విజయం పొందిన సందర్భంగా వ్యక్తం తెలియజేశారు. రాబోయే కాలంలో విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎస్ఎఫ్ఐ సంఘమని స్పష్టంగా విద్యార్థులకు అర్థమైనది దానికి నిదర్శనం ఈ ఇదే గెలుపు ఆని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రాకేష్ సాయి బాలు చరణ్ వాజిద్ శ్రీకాంత్ శ్రీహరి, చోటు, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్ధిని అవతారంలో
# భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు







అమరచింత వనపర్తి జిల్లా**(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అమ్మవారు భక్తులకు మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమిచ్చారు. పట్టణంలోని విగ్నేశ్వర భవాని నగర్ శ్రీ కాళికామాత ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్నేశ్వర భవాని నగర్ లో శుక్రవారం మధ్యాహ్నం భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# పొన్నూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో
# 258 దరఖాస్తులు స్వీకరణ.



పొన్నూరు **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** పొన్నూరు ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆఖరి రోజు పొన్నూరు మున్సిపాలిటీ 258 దరఖాస్తులు స్వీకరించినట్లు సీఐ రమేష్ మీడియాకు తెలిపారు. ఈనెల 14వ తేదీన గుంటూరు విజ్ఞాన్ కళామందిరంలో జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా నూతన మద్యం పాలసీ దుకాణాలను ప్రకటిస్తారని ఆయన తెలిపారు.

# మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో
# ప్రభుత్వ ఉద్యోగులకు ఘన సన్మానం



చొప్పదండి, **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** పిట్టల నరేష్,పిట్టల స్రవంతి మీ ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి యువతీ యువకులకు ఆదర్శంగా నిలిచారని పిట్టల వెంకటేష్ అన్నారు.శుక్రవారం రోజున మత్స్యకారులు,మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్,ఉపాధ్యక్షులు నూనె శేఖర్ ఆధ్వర్యంలో చొప్పదండి లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పిట్టల నరేష్, పిట్టల స్రవంతి వీరిద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయినందుకుగాను వారికీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గనవేనీ లచ్చయ్య,పిట్టల లచ్చయ్య,పిట్టల నరసయ్య,పిట్టల భూమయ్య,బినవేని మల్లేశం,దారవేణి మల్లేశం,చొప్పరి సత్తయ్య,చీకట్ల వీరయ్య,ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# చొప్పదండి లో రాంలీల కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు



చొప్పదండి,**(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** విజయదశమి పురస్క రించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకై భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రాంలీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా రాధా మనోహర్ దాస్ గారు, రామబాణం సంధించిచండానికి అల్ఫోరెస్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి గారు విచ్చేస్తున్నట్లు అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్య నారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్లు మోలుమురి రమేష్, నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దూస రాము, దండె సత్యానందం, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, ఇప్పన పెల్లి రాజేశం, మోలుమురి రాజేశం, రొడ్డవేని రాజు, పిట్టల రఘు, బ్రహ్మణపెల్లి నాగరాజు, బొమ్మిడి రాజేందర్, గాజుల రాజు, పాకాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానంతో దెబ్బతింటున్న కుటుంబ వ్యవస్థ

-దురలవాట్లు కుటుంబ వ్యవస్థను చిన్నా బిన్నం చేస్తున్నాయి

-తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం..



రామడుగు,**(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** మద్యపానంతో కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం అన్నారు.. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ను పురస్కరించుకొని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని అశోక్ నగర్ లో లిప్రకృతి ఐ ఆర్ సి ఏ డి- అడిక్షన్ , రిహాబిలిటేషన్ సెంటర్లో మానసిక ఆరోగ్యం పై ఆల్కహాల్ ప్రభావం అనే అంశంపై ఇంటరాక్టీవ్ సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..మద్యపానం సేవించడం ఆరోగ్యానికి ఎంతో హానికరమని, క్షణకాల ఆవేశంతో మద్యపానం సేవిస్తూ కుటుంబంలో కలహాలకు కారణం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు..ప్రతి చిన్న సమస్యగాని, సంతోష సమయాలలో అధికంగా మద్యపానం సేవిస్తూ ఇంటితో పాటు సమాజంలో అశాంతి కారణం అవుతున్నారని అన్నారు. దృఢమైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటే అన్ని దురల వాట్ల నుంచి విముక్తి పొందే అవకాశం ఉంటుందని అన్నారు.మద్యపానం మానివేసి కుటుంబము సమాజ క్షేమం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.. ప్రతి సమస్యను ఎదుర్కోవడానికి మనసుని ఆయుధంగా మలుచుకోవాలని సూచించారు. కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ రిసోర్స్ పర్సన్ గాలిపల్లి నాగేశ్వర్ మాట్లాడుతూ..మద్యపానం నుంచి విముక్తి పొందడానికి రిహాబిలిటేషన్ సెంటర్ ద్వారా తమ సేవలు అందిస్తున్నామని అన్నారు.. మంచి ఆరోగ్యం కోసం మద్యపానంను సంపూర్ణంగా వదిలిపెట్టి ఆరోగ్యకరమైన పరిస్థితులు సృష్టించుకుని పనులు చేపడుతూ కుటుంబం, సమాజంలో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందాలని సూచించారు.. మద్యపానం నుండి విముక్తి పొందడం కోసం ప్రత్యేక శిక్షణ చికిత్స , అవగాహనను కలిగిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా సెంటర్లో ఉన్న వ్యక్తులకు సమస్యలను అడిగి తెలుసుకొని బ్రతుకు పై భరోసా కల్పించారు. కార్యక్రమంలో కల్పన మౌనిక శోభ శ్రీనివాస్ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు..

# ఎన్టీపీసీ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు....





రామగుండం **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** ఎన్‌టిపిసి రామగుండంలో ఆనందకరమైన బతుకమ్మ, మహా అష్టమి వేడుకలు.. 2,000 మందికి పైగా పాల్గొనేవారు బతుకమ్మ, మహా అష్టమిని 10 అక్టోబర్ 2024న. ఆనందంగా జరుపుకున్నారు. ప్రేమ్ ప్రకాష్, రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. శ్రీమతి. దక్షిణ దీపాంజలి మహిళా సమితి అధ్యక్షురాలు మీను బాత్రా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు డాక్టర్ చిన్మయి దాస్, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు పాల్గొన్నారు.అనంతరం వైబ్రెంట్ సాంస్కృతిక కార్యక్రమం. బతుకమ్మ ఉత్సవాలను ముఖ్య అతిథి ప్రేమ్ ప్రకాష్ ,శ్రీమతి అధికారికంగా ప్రారంభించారు. మీను బాత్రా, కేదార్ రంజన్ పాండు డా. చిన్మోయి దాస్ సమక్షంలో. ఐక్యత మరియు వేడుకల ప్రదర్శనలో, రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జనరల్ మేనేజర్లు, దీప్తి మహిళా సమితి సీనియర్ సభ్యులు , యూనియన్, అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులతో పాటు బతుకమ్మ నృత్యం, గర్బా , దాండియాలో ఉత్సాహంగా పాల్గొన్నారు. 2,000 మందికి పైగా హాజరైన భండారాతో వేడుకలు ముగిశాయి.

# అమ్మ దయ ఉంటే..అన్నీ ఉన్నట్టే...

అన్న ప్రసాద దాతలు దిశ రిపోర్టర్ తోట కవిత-కృష్ణ..



రామడుగు,**(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** అమ్మల కన్నా అమ్మ దుర్గమ్మ దయ ఉంటే జీవితంలో అన్నీ ఉన్నట్టేనని,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని రామడుగు మండల విశా రిపోర్టర్ తోట కృష్ణ అన్నారు.రామడుగు మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దుర్గ భవాని ఎనిమిదో రోజు కుంకుమ పూజ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మండల కేంద్రంలో దుర్గ భవాని ఎనిమిదవ రోజు పురస్కరించుకొని కురుమ సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు చేపట్టగా రామడుగు మండల దిశ పాత్రికేయులు తోట కవిత కృష్ణ అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.అదేవిధంగా కడారి బీరయ్య యువకులకు టీ షర్టులు ప్రధానం చేశారు.దుర్గ మాత యువజన సంఘానికిఈ సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం యువజన అధ్యక్షులు కడారి రాజు,పూజారి సుదర్శనం కురుమ,సంఘం అధ్యక్షులు కుల కిష్టయ్యమాజీ ఉపసర్పంచ్ కడారి బీరయ్య, శంకర్, ప్రభాకర్ ,అనిల్, గణేష్, రాకేష్ ,శ్రీను, కుమార్, మహిళలు పురుషులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరిపై అమ్మవారి దీవెనలు
# ఉండాలి : ఎం.పి కేశినేని శివ నాథ్



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,**(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** పశ్చిమ నియోజకవర్గం చిట్టి నగర్ లోని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చిన అమ్మవార్ని ఎంపీ కేశినేని శివ నాథ్ శుక్రవారం దర్శించు కున్నారు. ఏం.పి కేశినేని శివ నాథ్ కి వేద పండితుల మంత్రోచ్ఛారణలతో మంగళ వాయిద్యాలతో నగరాల దేవస్థానం కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎంపీ కేశినేని శివనాధుని ఘనంగా సత్కరించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు ఎంపీ కేశినేని శివ నాథ్ తెలిపారు. జగన్మాత ఆశీస్సులు , ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కృషి వల్ల వరద విపత్తు నుంచి బయటపడి ఆనందంగా దసరా ఉత్సవాలు జరుపుకుంటున్నామని ఎం.పి కేశినేని శివ నాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరాల దేవస్థానం అధ్యక్షుడు లింగిపల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు , ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గుడాల శ్రీనివాసరావు 48వ డివిజన్ మాజీ ప్రెసిడెంట్ భోగపల్లి నాగబాబు, పోతిన బీసు కంటేశ్వరుడు, బేవర సాయి సుధాకర్, 52వ డివిజన్ టిడిపి కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్ మాధవ, పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖా చరిత పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత



రామడుగు,**(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** రామడుగు మండలంలోని గోపాలరావుపేట బేడ బుడగ జంగం (ఎస్సి) కులానికి చెందిన కళ్లెం చిరంజీవి కొద్ది రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో మృతిచెందగా కుటుంబ దీన పరిస్థితి చూసి గ్రామంలోని ఒక్కొక్కరుగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నోముల శ్రీనివాస్ రెడ్డి ప్రతినెల 3000 కుటుంబానికి అందజేస్తారని హామీ ఇచ్చారు. అంతేకాకుండా మాజీ ఉపసర్పంచ్ ఎడవల్లి మధుసూదన్ రెడ్డి సొంతంగా 2000 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబం ఉండడానికి కూడా ఇల్లులేని దినస్థితిలో ఉన్నారని దాతలు ముందుకు వచ్చి చూసినంత సహాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# 14 నుండి పల్లె పండుగ వారోత్సవాలు ప్రారంభం.

## ఎంపీడీవో చంద్రశేఖర రావు



పొన్నూరు **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టినట్లు పొన్నూరు ఎంపీడీవో చంద్రశేఖర రావు తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం వివరించారు. 14న మాచవరం, ములుకుదురు, నండూరు, 15న జూపూడి, బ్రాహ్మణ కోడూరు, గొల్లమూడి పాడు, 16న పచ్చలతాటిపర్రు, దొప్పలపూడి, మన్నవ, 17న తాళ్లపాలెం ఆరెమండ, గాయం వారి పాలెం, దండమూడి, 18న వల్లభరావు పాలెం, పెదపాలెం, సీతారాంపురం, ఉప్పరపాలెం, 19న ఉదయం జడవల్లి మధ్యాహ్నం కొండముది 20న ఉదయం వెల్లలూరు, మధ్యాహ్నం మామిళ్లపల్లి, మునిపల్లె గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలు ఎంపీడీవో తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# రామగుండం ఎన్టీపీసీ సందర్శించిన
# రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్....



రామగుండం **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** ఎన్టీపీసీ లో రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్.సందర్శించారు తెలంగాణ ప్రేమ్ ప్రకాష్, నవరాత్రి సందర్భంగా అక్టోబర్ 10న రామగుండం తెలంగాణను సందర్శించారు. 11 అక్టోబర్, 2024న రామగుండం తెలంగాణ ప్లాంట్‌తో సందర్శన ప్రారంభమైంది. తదుపరి సి ఐ ఎస్ ఎఫ్ బి-టైప్ క్వార్టర్‌ను రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్ ప్రకాష్, ఆగస్టులో కేదార్ రంజన్ పాండు సమక్షంలో ప్రారంభించారు. అనంతరం కాకతీయ ఫంక్షన్ హాల్‌లో దక్షిణ ప్రాంత రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తో ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ ఉద్యోగులకు ఇంటరాక్షన్ సమావేశం ఏర్పాటు చేయబడింది. రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్ ప్రకాష్, శ్రీమతి. దక్షిణ్ దీపాంజలి మహిళా సమితి అధ్యక్షురాలు మీను బాత్రాకు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, దీప్తి మహిళా సేవ సమితి ప్రెసిడెంట్ డాక్టర్ చిన్మోయి దాస్‌తో పాటు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉద్యోగుల భార్యలు కొత్త నైపుణ్యాలను పెంపొందించడంలో వారి వ్యక్తిగత వృద్ధిని పెంపొందించడంలో మహిళా క్లబ్ యొక్క ముఖ్యమైన పాత్రను మీను బాత్రా హైలైట్ చేశారు. క్లబ్‌లో చేరడానికి తమ భాగస్వాములకు మద్దతు ఇవ్వాలని ఆమె ఉద్యోగులందరినీ ప్రోత్సహించింది. కేదార్ రంజన్ పాండు ప్రేమ్ ప్రకాష్, శ్రీమతి. మీను బాత్రా వారి ఉనికి కోసం, ప్రత్యేకించి నవరాత్రుల శుభ సందర్భంగా. అతను ప్రేమ్ ప్రకాష్ యొక్క విశిష్ట ప్రయాణాన్ని ప్రతిబింబించే అవకాశాన్ని కూడా ఉపయోగించుకున్నాడు. తన ప్రసంగంలో, ప్రేమ్ ప్రకాష్ టీమ్ రామగుండం యొక్క ప్రయత్నాలను ప్రశంసించారు, వారి అంకితభావాన్ని కొనసాగించడానికి ఉద్యోగులను ప్రేరేపించారు. ఈ సంవత్సరం 40 సంవత్సరాల కార్యాచరణ నైపుణ్యాన్ని సాధించినందుకు బృందాన్ని కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం సత్కార కార్యక్రమంతో ముగిసింది, ఈ కార్యక్రమంలో ప్రేమ్ ప్రకాష్, శ్రీమతి. మీను బాత్రాను, కేదార్ రంజన్ పాండు, డాక్టర్ చిన్మయి దాస్, హెచ్ఆర్ (సౌత్) రీజినల్ హెడ్ ఎస్ ఎన్ .పాణిగ్రాహి, అన్ని విభాగాల జనరల్ మేనేజర్లు, హెడ్ అఫ్ హెచ్ ఆర్ , దీప్తి మహిళా సేవా సమితి సీనియర్ సభ్యులు, యూనియన్‌లు, అసోసియేషన్‌ల ప్రతినిధులు సత్కరించారు. ఈ సమావేశంలో 200 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.





# రావణాసురవధ ఏర్పాట్లును పరిశీలించిన
# ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ....





రామగుండం **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** గోదావరిఖని లోని జవహర్ లాల్ నెహ్రూ క్రీడా ప్రాంగణంలో రేపు జరగపోయే చెడు మీద మంచి, అధర్మం పై ధర్మం సాధించిన గొప్ప వియజం యొక్క ప్రతి దినం విజయదశమి సందర్భంగా రావణసురవధ కార్యక్రమలను కార్పొరేటర్లు, సింగరేణి అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ఏర్పాట్లును పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో పార్టీలకు అథితంగా ప్రజలు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయదశమి వేడుకలు , జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## రామగుండం ఏరియా-1జిడికె 11 ఇంక్లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.....





రామగుండం **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** శుక్రవారం రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ జీడికే 11 ఇంక్లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం అమ్మవారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా కార్మికులకు వడ్డించడం జరిగింది.సింగరేణి కార్మిక వర్గంకి కాంగ్రెస్ ప్రభుత్వం లో 33% లాభాల వాటా ప్రకటించి, కాంటాక్ట్ కార్మికులకు చరిత్రలో లేనివిధంగా 5000 రూపాయలు ఇచ్చింది అని చెప్పడం జరిగింది. 11 ఇంక్లైన్ కార్మికులకు ప్రధాన సమస్య డ్యూటీకి వెళ్ళే రోడ్డు మార్గమును శాశ్వతంగా రోడ్డు ఏర్పాటు చేసి త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది.. సింగరేణి కార్మికుల ఆశీర్వాదంతోనే భారీ మెజార్టీతో నేను విజయం సాధించనని మీకు ఏ కష్టం వచ్చినా మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పడము జరిగిందీ.సింగరేణి సంస్థ పురోగతి ఉజ్వల భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులతో రామగుండం ప్రజానీకం సింగరేణి కార్మిక కుటుంబాలు సంతోషంగా ఉండాలని,సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు అందరికీ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగరేణి అధికారులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరాగాం శ్రీనివాస్





జంగారెడ్డిగూడెం **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం జే పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం రాష్ట్ర ట్రాకర్ చైర్మన్ బోరాగం శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో మాట్లాడారు వివరాలను తెలుసుకున్నారు. క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. క్రీడల వైపు దృష్టి సాధించాలని ఆయన కొనియాడారు. క్రీడల వలన మానసిక విలాసం మనిషి మనోధైర్యం పొందుతారని ఆయన కొనియాడారు. క్రీడాకారులకు సంబంధించిన ఏ సమస్య అయినా పరిష్కరిస్తానని ఆయన అన్నారు. క్రీడల వలన నైపుణ్యం ఆత్మస్థైర్యం పెంపొందించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ టిడిపి నాయకులు చింతలపూడి టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## రేషన్ కార్డు పై తక్కువ ధరకే వంట నూనెలు చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్



చింతలపూడి **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వంట నూనెల విక్రయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో అన్ని రేషన్ దుకాణాల్లో శుక్రవారం నుంచి నెలాఖరు వరకు పామోలిన్ లీటరు (850గ్రాములు) రూ.110, సన్



ఫ్లవర్ ఆయిల్ లీటరు (910గ్రాములు) ?124 చొప్పున విక్రయించనున్నట్లు చింతలపూడి శాసన సభ్యులు రోషన్ కుమార్ తెలిపారు. ఒక్కో రేషన్ కార్డ్ పై మూడు లీటర్ల పామోలిన్, ఒక లీటరు సన్ ఫ్లవర్ ఆయిల్ చొప్పున అందించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో అన్ని చౌక దుకాణాల వద్ద సరసమైన ధరలలో వంట నూనెల అమ్మకం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు... కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరామయ్య నాయకులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

### ఐసిడిఎస్ పిడి కే ఉమా



వేటపాలెం **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** బాలికల సంరక్షణకు సమిష్ఠ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఐసిడిఎస్ పిడి కే ఉమా అన్నారు శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఐక్య ఐసిడిఎస్ ప్రాజెక్టు సమావేశాలు నందు సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక టెక్నాలజీ యుగములో సైబర్ నేరాలు పెరిగిపోయాయని అన్నారు కాలేజీ విద్యార్థులు సైబర్ నేరాల వలలో పడి ఎవరికి చెప్పుకోలేక మదనపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రతి ఒక్కళ్ళు సమస్త బాధ్యతతో కృషి చేయాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు బాధిత బాలికలకు సంరక్షణ కల్పించేందుకు ఐదు రకాల స్కీములు అందుబాటులో ఉన్నట్లు వివరించారు అలాంటి బాలిక కైనా తక్షణ వసతి కల్పించి భరోసా అందించేస్తున్నట్లు పేర్కొన్నారు జిల్లా వ్యాప్తంగా రోజుకి ఐదుగురు బాలికలు వివిధ సమస్యల బారిన పడుతున్నట్లు తెలిపారు సోషల్ రెస్పాన్సిబిలిటీ తోని ఇలాంటి సంఘటనలను నిర్మూలించవచ్చని అన్నారు బాలికల పట్ల లైంగిక దాడులకు పాల్పడిన పోక్ష చట్టం ద్వారా కఠిన శిక్షలు ఉంటాయని వాటిపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై నిరంతర నిఘా ఉంచుతారన్నారు అలాంటి వారిపై న్యాయపరమైన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు వైద్య పరంగా ఇలాంటి ఇబ్బందులు తలెత్తిన పూర్తి సంరక్షణ అందిస్తామన్నారు చట్టం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు డిఎల్ఏ హెూమ్స్ లలో బాధిత మహిళలకు వసతి కల్పిస్తామన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లోఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే ఉమా, డి సి పి ఓ పి పురుషోత్తం రావు, డిస్టిక్ కోఆర్డినేటర్ ఐ సి డి ఎస్ బి సురేంద్ర, ప్రాజెక్ట్ ఆఫీసర్ జి కృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి సౌమ్య, బి సునంద, మౌనిక,ఉష బాల బాలికలు ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రులలో తొమ్మిదవ రోజు పూజ శ్రీమహిషాసురమర్దని అమ్మవారి అలంకరణ





ఎలేరుపాడు **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా వెలేరుపాడు మండలం లో ఉన్న రుద్రం కోట గ్రామములో శుక్రవారం శరన్నవరాత్రులలో నవమి రోజు మహార్నవమిగా ప్రాశస్త్యం పొందిభక్తులకు దర్శనం ఇచ్చారు.అమ్మ వారి అలంకారం మహిమాన్వితమైన మహిషాసురమర్ధినీ అవతారం, అమ్మవారు ఉగ్రరూపంతో చేతిలో త్రిశూలంతో సింహ వాహినియై దుష్టశిక్షణ గావిస్తూ వుంటుంది. మనం మొదట్లో చెప్పుకున్న విధంగా మహిషాసురుడనే ర రాక్షసుడు శివుని దగ్గర అమరత్వాన్ని వరంగా పొంది, ఇంద్రుడినే ఓడించి, దేవతలకు కూడా హాని తలపెట్టడంతో అందరూ పరుగు పరుగున శివకేశవుల దగ్గరకు వెళ్లి రక్షించమని వేడుకోవడంతో సమస్తదేవతల నుండి శక్తి వెలువడి, ప్రత్యేకమైన ఉగ్రమూర్తిగా రూపొంది, మహిషాసురుని యుద్దానికి ప్రేరేపించి దుష్టశక్తిని అణచదలచింది. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి దాకా పోరుతో కలిపి, ఆశ్వయుజ శుక్ల నవమి దినమున ఆ రాక్షసుడిని అంతమొందించి, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ గావించింది. అందుచేతనే ఈ నవమిని మహార్నవమి గా భక్తులు జరుపుకుంటారు. పరమేశ్వరిని మహిషాసురమర్దిని అవతారంలో అనేక విధాలుగా పూజించి, జయ జయహే మహిషాసురమర్ధిని రమ్యక పర్దని శైలసుతే,అంటూ ఉగ్రమూర్తిగా ఉన్న అమ్మవారిని మనం కూడా తొమ్మిదవ రోజు మహిషా సురమర్ధినిగా మన మనస్సులలో నిలుపుకుని మహిషాసుర మర్ధిని స్తోత్రం చదువుకొని అమ్మ వారి కరుణా కటాక్షాలు, అనుగ్రహం భక్తులు అందరకి ఉంటుంది. తొమ్మిదవ రోజు అమ్మవారి సన్నిధిలో అన్నసమారాధాన నిర్వ హించారు.సాయంత్రం చిన్నారులు, మహిళలు బతకమ్మ ఆటలతో అమ్మవారి ప్రాంగణం మారుమ్రోగింది.

## కల్పవృక్ష వాహనం పై శ్రీవారి గ్రామోత్సవం



వేటపాలెం **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** మండల పరిధిలోని వేంచేసి ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం రాజలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దసరా నవరాత్రి ఉత్సవాలు భాగంగా కల్పవృక్షంపై వీధుల్లో ఊరేగింపు గా దేవదేవుడు భక్తులకు అనుగ్రహించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామి వారి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అధ్యక్షులు పొగడదండ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ వేటపాలెం గ్రామ ప్రజలకు, దసరా ఉభయ దాతలకు, దసరా శాశ్వత ఉభయ దాతలకు, శ్రీ వెంకటేశ్వర యువజన సంఘం వారికి, కమిటీ సభ్యులకు, స్వామివారి భక్తులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాత్రి 8 గంటలకు శ్రీ రామలింగేశ్వర భక్త భజన సమాజం వారిచే భజన వళి కార్యక్రమం జరిగినది. భక్తులు స్వామి వారికి హారతులతో నీరాజనం పలికారు. రాత్రి 9 గంటలకు భీమ్లా నాయక్ అను సాంఘిక నాటకం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. స్వామివారి ఊరేగింపు బండి వెంట ప్రసాదం ఉభయ దాతలుగా సాబినేని లలిత బాబు, వీరి ధర్మపత్ని పద్మావతి మరియు తులసి పవన్ కుమార్, వీరి ధర్మపత్ని షణ్ముఖ లక్ష్మీ సాయి వీరి కుమారులు ఇషాన్, ఆదిత్య ప్రసాదం అదించారు అనంతరం కమిటీ వారు భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు పొగడదండ వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు సాయిని లక్ష్మీనారాయణ, బాణాల ఉమామహేశ్వరరావు, కార్యదర్శి అందే రవికుమార్, సహా కార్యదర్శులు రంగిశెట్టి సాంబశివరావు, అందే శ్రీనివాసరావు కోశాధికారి పొగడదండ వెంకటరమణ కమిటీ సభ్యులు పొగడదండ వెంకటేశ్వర్లు, నున్న రోశయ్య, పల్లక సత్యనారాయణ, అందే కృష్ణ, సాబినేని లలిత బాబు గోపు ఏడుకొండలు కాయల వెంకటరావు యదా సుబ్బయ్య బాణాల రాజా రావు పల్లక రామకృష్ణ గోపి కోటేశ్వరరావు అందే అంజయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దేగా వారి వివాహ వేడుకలో పాల్గొన్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** వెలిగండ్ల మండలం వెదళ్ళచెరువు పంచాయతీలో దేగా వెంకటేశ్వర్లు, వెంకటరత్నమ్మ గార్ల కుమార్తె దేగా మౌనిక వివాహ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఆశీర్వాదించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, బ్రహ్మయ్య, చెరుకుపల్లి రమణారెడ్డి, ముక్కు తిరుపతిరెడ్డి, మీరావళి,మితికాల నాగేశ్వరావు, పరమేశ్వరరెడ్డి, తిరుపతయ్య, రమణయ్య,సంపతి వెంకటసుబ్బయ్య, సంపతి ఈశ్వరయ్య,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడు కొండలురెడ్డి, హనుమంతుని పాడు మండల నాయకులు ఆదినారా యణరెడ్డి, తాతపూడి నాని,గంజి రవీంద్ర, జేమ్స్, శివరామిరెడ్డి,సైకం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మహిసాసురమర్ధని అవతారం లో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు.



వేటపాలెం **(అక్టోబర్ 11 జనం రిపోర్టర్) :** దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా 9వ రోజు శు క్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు మహిషాసుర మర్దని అవతారంలో దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ వారు అమ్మవారికి ప్రత్యేకంగా తెప్పోత్సవాన్ని ఏర్పాటు జరిగింది. మాజేటి వెంకట సుబ్బారావు ధర్మపత్ని మోహన్ లక్ష్మి, కూనిశెట్టి మల్లికార్జునరావు వెంకట నాగ అనూష అమ్మవారికి చీర బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య ప్రత్యేకంగా ముఖ్య అతిధి గా పాల్గొని పాల్గొన్నారు.తదుపరి ఆటలు కార్యక్రమం నిర్వహించడం నిర్వహించగా వారికి వల్లంపట్ల మురళీకృష్ణమూర్తి( శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆర్యవైశ్య సంఘము గౌరవాధ్యక్షులు ) బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షులు ప్రత్తి ముత్తుకుమ రన్, ఉపాధ్యక్షులు పొన్నూరి రమేష్ కుమార్ ,కార్యదర్శి శ్రీరామ్ గోవర్ధన్ రావు, కోశాధికారి ఆకుల ప్రసాదరావు,వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు చుండూరి గాయత్రి ,సహ అధ్యక్షురాలు శ్రీమతి ప్రత్తి పేరంటాల అమ్మడు , ఉపాధ్యక్షురాలు పొన్నూరి విజయలక్ష్మి, కార్యదర్శి అమరా సునీత, కోశాధికారి శ్రీమతి పోలిశెట్టి నాగలక్ష్మి వంశీ ప్రియ, విరూపాక్ష యువజన సంఘం అధ్యక్షులు శ్రీ ప్రత్తి పార్థసారథి , కార్యదర్శి ఆత్మూరి హరికృష్ణ (సుధీర్ ), కోశాధికారి గొల్లపూడి వినోద్ కుమార్, వైశ్య సంఘం గౌరవాధ్యక్షులు కోడూరి రామకృష్ణ, అధ్యక్షులు పద్మనాభుని వెంకట లక్ష్మీనారాయణ రావు,కార్యదర్శి చుండూరి శ్రీనివాసరావు, కోశాధికారి బాపనపల్లి రూపేశ్వర రావు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

## 'ఇందిరమ్మ'లో కదలిక

**-కమిటీల విధివిధానాల ఉత్తర్వులు జారీ**

**-ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో త్వరలో సభ్యుల ఎంపిక**

**-చైర్మన్లుగా సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు**

**-ఈ కమిటీల ఆధ్వర్యంలోనే లబ్ధిదారుల ఎంపిక.. తనిఖీ**



హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎట్టకేలకు కదలిక వచ్చింది. లబ్ధిదారులను గుర్తించేందుకు వీలుగా ఇందిరమ్మ కమిటీల విధివిధానాలను ఖరారు చేస్తూ ప్రభుత్వం శు క్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే కొన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినా, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో మాత్రం ఆచి తూచి వ్యవహరించింది. మూడు నెలల తర్వా త ఈ పథకాన్ని భద్రాచలంలో మంత్రులందరితో కలిసి సీఎం ప్రారంభించారు. కానీ లబ్ధిదారుల ఎంపికలో జాప్యం జరుగుతూ వచ్చింది. ఏడున్నర నెలల తర్వాత ఇప్పుడు ఇందిరమ్మ కమిటీలకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఇళ్ల నిర్మాణానికి వీలుగా కసరత్తు మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. ఒక్కోటి రూ.5 లక్షల వ్యయంతో నియోజకవర్గానికి మూడున్నర వేలు చొప్పున ఇళ్ల నిర్మా ణానికి ప్రభుత్వం సిద్ధమైన విషయం తెలిసిందే. సొంత స్థలం ఉండి, పక్కా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తారు.

### ప్రస్తుతానికి సొంత జాగా ఉన్నవారికే..

గ్రామ, పట్టణ స్థాయి (వార్డు/డివిజన్‌లవారీగా)లో ఏర్పాటయ్యే ఈ కమిటీలే ఇప్పుడు ఇందిరమ్మ పథకంలో కీలకంగా వ్యవహరించనున్నాయి. లబ్ధిదారుల ఎంపిక మొదలు, సోషల్ ఆడిట్ వరకు ప్రధాన పాత్ర పోషించనున్నాయి. గ్రామ స్థాయి కమిటీలను ఎంపీడీవోలు, వార్డు స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు నామినేట్ చేస్తారు. ప్రస్తుతానికి సొంత జాగాలు ఉన్నవారినే పరిగణనలోకి తీసుకుంటారు. సొంత జాగా లేని వారికి ఇళ్లను మంజూరు చేయరు. సొంత జాగాలో కచ్చా ఇల్లు ఉన్నవారు, పక్కా ఇల్లు ఉన్నవారెవరన్న విషయంలో జాగ్రత్తగా వివరాలు సేకరించాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులను ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రానికి భారీగా నిధులు రాబట్టే ప్రయత్నంలో రాష్ట్రప్రభుత్వం ఉంది. అనర్హులను లబ్ధిదారులుగా గుర్తిస్తే నిధులు ఇవ్వబోమని కేంద్రం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే లబ్ధిదారుల గుర్తింపులో జాగ్రత్త అవసరమని రాష్ట్రప్రభుత్వం కలెక్టర్లకు స్పష్టం చేసింది. కాగా కమిటీ సభ్యులు లబ్ధిదారుల వివరాలను సేకరించి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా ప్రభుత్వానికి సమర్పిస్తారు.

### కొత్త దరఖాస్తులు తీసుకుంటారా?

ప్రజాపాలన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పది నెలల క్రితం సంక్షేమ పథకాల లబ్ధి కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అప్పట్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం 80 లక్షలకు పైగా దరఖాస్తులందాయి. వాటిల్లో ప్రాథమిక స్థాయి వడపోత తర్వాత 50 లక్షల దరఖాస్తులు మిగిలాయి. వీటిల్లో అర్హమైనవి ఎన్ననే విషయం క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. కాగా పాత దరఖాస్తులే పరిగణనలోకి తీసుకుంటారా? కొత్తవి కూడా స్వీకరిస్తారా? అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది.

### ఎంపికకు సుదీర్ఘ సమయం!

లబ్ధిదారుల ఎంపికకు చాలా సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. ప్రజాపాలన దరఖాస్తులనే పరిగణనలోకి తీసుకున్నా.. ఒక్కో దరఖాస్తు ఆధారంగా క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి అర్హతను తేల్చాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రభుత్వం జాబితాను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ఆ తర్వాతే నిధుల విడుదల ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హడ్కో నుంచి ఇళ్ల కోసం దాదాపు రూ.3 వేల కోట్ల రుణం పొందింది. కేంద్రం నుంచి మరో రూ.8 వేల కోట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. లబ్ధిదారులకు మొదటి విడత రూ.లక్ష చెల్లించి మిగతా విడతలను వచ్చే ఆర్థిక సంవత్సరంలో చెల్లించనున్నారు. మొదటి విడతలో మంజూరు చేసే ఇళ్లకు రూ.20 వేల కోట్లు అవసరమవుతాయి.

### గ్రామస్థాయి కమిటీ:

సర్పంచ్/ పంచాయితీ ప్రత్యేక అధికారి చైర్మన్‌గా ఉండే కమిటీలో స్వయం సహాయక బృందాలకు చెందిన ఇద్దరు మహిళలు, గ్రామ పురోగతికి పాటుపడే ముగ్గురు స్థానికులు (వీరిలో ఒకరు బీసీ, మరొకరు ఎస్సీ/ఎస్టీ విధిగా ఉండాలి) సభ్యులుగా, పంచాయితీ కార్యదర్శి కన్వీనర్‌గా ఉంటారు.

### పట్టణ స్థాయి కమిటీ:

వార్డు కౌన్సిలర్/కార్పొరేటర్ చైర్మన్‌గా ఉండే ఈ కమిటీలో ఇద్దరు స్వయం సహాయక బృంద సభ్యులు, స్థానికంగా అభివృద్ధి పనులకు సహకరించే ముగ్గురు స్థానికులు (వీరిలో ఒకరు బీసీ,

# క్లీన్ ఎనర్జీ రూపకల్పనకు అడుగులు

### కార్బన్ ఎమిషన్‌తో శుద్ధ ఇంధన తయారీకి పరిశోధనలు

### ఐఐసీటీ వేదికగా దేశంలోనే తొలి పరిశోధన మేథోమథన సదస్సు



పర్యావరణానికి ప్రాణ సంకటంగా మారుతున్న కర్బన ఉద్గారాలను శుద్ధ ఇంధన వనరులుగా తీర్చిదిద్దాలంటూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(ఐఐసీటీ) వేదికగా జరిగిన జాతీయ స్థాయి మేథోమథన సదస్సుతో తొలి అడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా కాలుష్య కారకాలను సహజ సిద్ధమైన, పర్యావరణహితమైన ఇంధన వనరులుగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఇప్పటికే బీహెచ్‌ఈఎల్ వంటి సంస్థతో ఐఐసీటీ గాలిలో ఉండే కర్బన ఉద్గారాలతో స్వచ్ఛమైన ఇంధనాలను తయారు చేయడంపై కసరత్తు చేస్తోంది. దీని కోసం ఇరు సంస్థల మధ్య కీలక ఒప్పందం చేసుకుని కృషి చేయనున్నాయి. పెరుగుతున్న ఇంధన వనరుల వినియోగం నేపథ్యంలో, పర్యావరణానికి హాని చేయని ఇంధనాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆధునాతన సాంకేతికతను డెవలప్ చేయడంలో మూడ్రోజుల పాటు నిర్వహించిన మేథోమథన సదస్సు ఎంతోగానో తోడ్పడుతుందని ఐఐసీటీ వర్గాలు పేర్కొన్నాయి.

**పీల్చే గాలి కలుషితమవుతున్న తరుణం..**

పీల్చే గాలి కలుషితమైపోతున్న తరుణంలో వాతావరణంలోని కాలుష్య కారకాలను ఇంధన వనరులుగా మార్చుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. స్వచ్ఛమైన ఆక్సిజన్ కంటే గాలిలో పరిమితికి మించి పోతున్న కర్బన ఉద్గారాల నిర్మూలన, నియంత్రణ, పునర్వినియోగం వంటివి అత్యంత కీలకంగా మారాయి. వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకుని వాతావరణంలో టన్నుల కొద్ది చేరుతున్న కర్బన ఉద్గారాలను పునర్వినియోగంలోకి తీసుకువచ్చేలా పరిశోధనలను విస్తృతం చేయడంలో ఐఐసీటీ కీలక పాత్రను పోషించింది. దేశంలోని కెమికల్ రంగ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి క్యాటలిస్ ఫర్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ సైస్టెనబిలిటీ(సీఈఈఎస్-24) ద్వారా మూడ్రోజుల సదస్సును ఇటీవల నిర్వహించారు. దాదాపు దేశంలోని 28 ప్రధాన పరిశోధన, ప్రముఖ విద్యా సంస్థలు, ఇంధన సంస్థలతో కలిసి ప్రత్యేక చర్చా వేదికను ఏర్పాటు చేసింది.

# న్యూయార్క్ చేరుకున్న ప్రధాని మోదీ ఐరాస కాంక్లేవ్‌లో కీలక ప్రసంగం



ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటనలో ఉన్నారు. శనివారం నుంచి మూడు రోజులపాటు ఆయన పర్యటన కొనసాగనుంది. పర్యటనలో భాగంగా ఇవాళ ఆయన న్యూయార్క్‌కు చేరుకున్నారు. శనివారం డెలావేర్‌లో జరిగిన 'క్యాన్సర్ మూన్‌షాట్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ న్యూయార్క్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి ప్రవాసులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ జరిగిన కమ్యూనిటీ ఈవెంట్‌లో ప్రధాని పాల్గొన్నారు. న్యూయార్క్‌లో 'మోదీ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ భారీ ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి దాదాపు 14 వేల మంది హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో సెలబ్రిటీలు పాల్గొన్నారు. 500 మంది కళాకారులు, 350 మంది వాలంటీర్లు, 85 మీడియా వర్గాలు, 40కి పైగా అమెరికా రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించాయని నిర్వాహకులు వెల్లడించారు. ప్రవాస భారతీయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

**బైడెన్‌కు బహుమతి**

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. శనివారం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ అయ్యారు. డెలావేర్‌లోని బైడెన్ నివాసంలో ఇద్దరు నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జో బైడెన్‌కు మోదీ వెండితో చేసిన రైలు నమూనాను బహుమతిగా ఇచ్చారు. ఆ రైలు నమూనాపై ఢిల్లీ టు డెలావేర్ అని రాసి ఉంది. దాన్ని మహారాష్ట్రకు చెందిన కళాకారులు తయారుచేశారు.

# మీరే అని గ్యారెంటీ ఏంటి



ఒకప్పుడు పర్సు సూట్‌కేస్ లాంటివి పోతాయేమోనని ఎప్పటికప్పుడు చెక్ చేసుకునే వాళ్లం. ఇప్పుడు? ఎప్పటికప్పుడు జేబు చెక్ చేసుకుంటున్నాం.. ఫోన్ ఉందో? లేదో? అని. ఇంతలా స్మార్ట్‌ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైన వస్తువులా మారిపోయింది. అందుకే స్మార్ట్‌ఫోన్ సెక్యూరిటీ విషయంలో తయారీ సంస్థలు కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నాయి. ఓఎస్‌లో అందుకు తగిన స్మార్ట్ ఫీచర్లను జోడిస్తున్నాయి. త్వరలో అందుబాటులోకి రానున్న 15 వెర్షన్‌లోనూ ఫోన్ సెక్యూరిటీకి ఆండ్రాయిడ్ పెద్దపీట వేసింది. 'ఐడెంటిటీ చెక్' ఫీచర్‌ని పరిచయం చేయనుంది. ఐఓఎస్‌లో ఉన్న 'స్టోలెన్ డివైస్ ప్రొటెక్షన్' లాంటిదే ఈ ఫీచర్. ఇది ఓ నిఘా వ్యవస్థలా పని చేస్తుంది. వినియోగదారులు ఫోన్‌ని రోజూ ఏయే లొకేషన్స్‌లో వాడుతున్నారు? ఏయే అవసరాలకు ఉపయోగిస్తున్నారు? ఏ వేళల్లో ఎక్కువగా యూజ్ చేస్తున్నారు? లాంటి అనేక విషయాల్ని నిరంతరం ట్రాక్ చేస్తుంది. ఎప్పుడైనా అనుకోకుండా ఫోన్ ఏదైనా కొత్త లొకేషన్‌ని డిటెక్ట్ చేస్తే.. తక్షణం అలర్ట్ అవుతుంది. వెంటనే యూజర్ ఎవరనేది తెలుసుకునేందుకు ఫోన్ లాక్ చేస్తుంది. యూజర్ బయోమెట్రిక్ లేదా ఫేస్ డిటెక్షన్‌ని అడుగుతుంది. వచ్చిన ఇన్‌పుట్‌ని ప్రాసెస్ చేసి యూజర్ వెరిఫికేషన్ చేశాకే.. ఫోన్ అన్‌లాక్ అవుతుంది. ఇదెంత స్ట్రాంగ్‌గా పని చేస్తుందంటే.. పిన్ నెంబర్ ఎంటర్ చేశాక కూడా.. 'ఐడెంటిటీ చెక్' తర్వాతే అన్‌లాక్ అవుతుంది. దీంతో ఎవరైనా ఫోన్ దొంగిలిస్తే.. డేటా ఎవరి కంటా పడకుండా జాగ్రత్త పడొచ్చు అన్నమాట. మరో విషయం ఏంటంటే.. కొత్త వెర్షన్ ఆండ్రాయిడ్ 15లో కస్టమైజేషన్‌కు అధిక ప్రాధాన్యమిస్తూ ఫీచర్లను అందుబాటులోకి తెస్తున్నారట. దీంతో యూజర్లు వారివారి అవసరాలకు తగినట్టుగా ఓఎస్‌లో మార్పులు చేసుకోవచ్చు.

### డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవాలంటే

# ఈ ఫుడ్ ఐటమ్స్ తప్పక తీసుకోవాల్సిందే




ప్రతి ఏడాది జనం భారీ సంఖ్యలో డెంగ్యూ బారిన పడుతున్నారు. డెంగ్యూ దోమల సంతతి పెరగడానికి నిలువ నీరు కారణమవుతున్నది. ఒకవేళ మీరు డెంగ్యూ బారినపడితే తిరిగి కోలుకునే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. మీరు ఎంత త్వరగా డెంగ్యూ నుంచి కోలుకుంటారనేది మీరు తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి డెంగ్యూ బారీ నుంచి సత్వరమే బయటపడేసే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**1. కొబ్బరి నీళ్లు**

డెంగ్యూ బారిన పడితే శరీరం బాగా డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి కొబ్బరి నీళ్లు బాగా తోడ్పడుతాయి. కాబట్టి డెంగ్యూ రోగులకు వైద్యులు కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తుంటారు.

**2. బొప్పడి ఆకుల రసం**

బొప్పడి ఆకుల రసం కూడా డెంగ్యూ చికిత్సలో బాగా పనిచేస్తుంది. డెంగ్యూ రోగి బొప్పడి ఆకుల రసం తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుంది. అదేవిధంగా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి ఫలితం రావాలంటే డెంగ్యూ పేషెంట్ బొప్పడి ఆకుల రసాన్ని నీటితో కలిపి రోజుకు రెండుమూడు సార్లు తీసుకోవాలి.

**3. మేక పాలు**

మేక పాలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో సెలెనియం కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో వైరస్‌లు వృద్ధి చెందకుండా కూడా సెలెనియం తోడ్పడుతుంది. కాబట్టి డెంగ్యూ పేషెంట్‌లు త్వరగా కోలుకోవడానికి మేక పాలు తీసుకోవడం చాలా ముఖ్యం.

**4. కివీ ఫ్రూట్**

డెంగ్యూ పేషెంట్ కివీ పండును ఆహారంలో తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంతేగాక ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

**5. వేప ఆకులు**

వేప ఆకులలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి వైరస్‌ల వృద్ధిని, వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. డెంగ్యూ చికిత్సలో ప్రకృతి సిద్ధమైన ఔషధంగా వేప ఆకులు పనిచేస్తాయి. రోజూ ఉదయాన్నే లేత వేపాకులు తినడం ద్వారా ప్రయోజనం ఉంటుంది.

# మీ శాఖ యూజ్‌లెస్

### కరెంట్ కట్‌పై ఎక్స్ వేదికగా మండిపడ్డ వినియోగదారుడు

### గంటల తరబడి విద్యుత్‌కు అంతరాయం ఫిర్యాదులొస్తున్నా.. పట్టించుకోకపోవడంతో ట్వీట్

### అర్ధరాత్రి పునరుద్ధరణ పనులు పర్యవేక్షించిన సీఎండీ



'సైబర్ సిటీ సర్కిల్ పరిధిలోని కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలో 4 గంటలుగా కరెంటు లేదు. వర్షం ఆగి ఇప్పటికే 2 గంటలైంది. విద్యుత్ తీగలు దెబ్బతినడానికి భారీ గాలులు కూడా లేవు. అయినా.. సరఫరా గంటల తరబడి ఎందుకు నిలిచిపోయింది' ఇదీ సుమన్ మిత్ర అనే విద్యుత్ వినియోగదారుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డికి, టీజీఎస్‌పీడీసీఎల్ సంస్థకు చేసిన ట్వీట్. 'ట్విట్టర్ వేదికగా 2 గంటల నుంచి పవర్ కట్‌కు సంబంధించి వందల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి. అయినా మీరు చాలా కూల్‌గా సమాధానం ఇస్తున్నారంటే.. మీ శాఖ యూజ్‌లెస్ అనుకోవాలి'.. అంటూ ఘాటుగా మరో ట్వీట్‌ను రాత్రి 1.28 గంటల సమయంలో పెట్టాడు. ఇలాంటి ఫిర్యాదులు ఒక్కరి నుంచే కాదు.. గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న పలు ప్రాంతాల నుంచి వందలాది మంది కరెంటు లేక గంటల తరబడి ఇబ్బందులు పడ్డామంటూ.. ట్విట్టర్‌లో పేర్కొన్నారు. గురువారం కురిసిన భారీ వర్షానికి గ్రేటర్‌లో విద్యుత్ సరఫరా చాలా చోట్ల గంటల తరబడి నిలిచిపోయింది. రాత్రి 10 నుంచి 12 గంటల వరకు వర్షం కురిసింది. ఆ తర్వాత రాత్రి 2-3 గంటల దాకా సరఫరా పునరుద్ధరణ కాకపోవడంతో నగరవాసులు అసహనం వ్యక్తం చేశారు.

**కొమ్మలు తీగలపై పడ్డాయి:** సీఎండీ ముషారఫ్ ఫరూఖీ శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి అక్కడక్కడ కొన్ని చోట్ల చెట్లు, వాటి కొమ్మలు విరిగి విద్యుత్ తీగలు, స్తంభాలపై పడటంతో కొద్దిసేపు కరెంటు సరఫరాలో అంతరాయం కలిగింది. క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉన్న సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టి సరఫరాను సాధారణ స్థితికి తెచ్చారు. నేను స్వయంగా అర్ధరాత్రి క్షేత్ర స్థాయిలో పర్యటించి పునరుద్ధరణ చర్యలు పర్యవేక్షించా. బంజారాహిల్స్, బైరామల్‌గూడ, బండ్లగూడ, కిస్మత్‌పూర్, తార్నాక, లంగర్‌హౌజ్ ప్రాంతాల్లో చెట్లు కూలి విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. గాలికి ఇతర వస్తువులు లైన్ల మీద పడటం.. ఇన్సులేటర్స్ ఫెయిల్ అవ్వడం వంటి కారణాలతో 19 ఫీడర్లు బ్రేక్ డౌన్ అయ్యాయి.

**9910 మెగావాట్లు**

డిస్కం పరిధిలో రికార్డు స్థాయిలో శుక్రవారం ఉదయం 10 గంటల 35 నిమిషాలకు 9910 మెగావాట్ల విద్యుత్ డిమాండు నమోదైందని సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. కాగా, భారీగా వర్షాలు పడటం, నీటి లభ్యత పెరగడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండటంతో వ్యవసాయ రంగంలో డిమాండు భారీగా పెరుగుతున్నదని, 10వేల మెగావాట్లను కూడా దాటే అవకాశమున్నదని అధికారులు వెల్లడించారు.

# సీఎం సొంత వ్యవహారంగా ట్రిపుల్ ఆర్ గోప్యంగా దక్షిణ భాగం అలైన్‌మెంట్

### ఎంపిక చేసిన వారికే సమావేశాల్లో ఎంట్రీ!

### సలహాదారులు, కన్సల్టెంట్లు, ఐఏఎస్‌లకే ప్రవేశం


### ఇంజినీర్ల సైడ్‌లైన్.. ఆర్అండ్‌బీకి సమాచారమే లేదు

### రహస్య మంతనాలపై సర్వత్రా సందేహాలు

ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం డిజైన్ల తయారీలో ప్రభుత్వ వైఖరి ఆది నుంచి సందేహాలకు తావిస్తున్నది. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ రూపకల్పన ముఖ్యమంత్రితోపాటు ఆయన ఎంపికచేసుకున్న కొద్దిమంది సలహాదారులు, కన్సల్టెంట్ల మధ్య, ఓ క్లోజ్డ్ రూమ్‌లో జరగడం అనుమానాలకు తావిస్తున్నది. ప్రజా ప్రయోజనాల కోసమే చేపడుతున్నట్లు చెబుతున్న ఈ ప్రాజెక్టులో సంబంధిత విభాగం అధికారులకే చోటు కల్పించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై సందేహాలను రేకెత్తిస్తున్నది. ఇది ముఖ్యమంత్రి సొంత వ్యవహారంలా మారిపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో రోడ్లు, భవనాల నిర్మాణానికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే ఆర్అండ్‌బీ శాఖను ట్రిపుల్ ఆర్ డిజైన్ల తయారీలో ప్రభుత్వం పూర్తిగా దూరం పెట్టింది. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై ముఖ్యమంత్రి వద్ద నిర్వహించే సమావేశాలకు ఒకరిద్దరు ప్రభుత్వ సలహాదారులు, మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులు, కన్సల్టెంటు ఏజెన్సీ ప్రతినిధులు తప్ప ఇతరులకు ప్రవేశం లేకుండా చేశారు. ఇటీవల జరిగిన సమావేశానికి ఆర్అండ్‌బీ ఇంజినీరింగు అధికారులు వెళ్లినప్పటికీ వారిని బయటనే ఉంచారు. వారికి కనీసం ప్రాజెక్టు అలైన్‌మెంట్‌కు సంబంధించిన సమాచారం కూడా ఇవ్వలేదు. ఆర్అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, హెచ్ఎండీఏ కమిషనర్‌ను మాత్రమే సమావేశానికి అనుమతించారు. రోడ్లు, భవనాల నిర్మాణం కోసమే ఏర్పాటు చేసుకున్న ఈ శాఖపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి బహుషా చరిత్రలో ఎన్నడూ లేదంటే అతిశయోక్తి కాదు. ఇంజినీర్లు డిజైన్లు సిద్ధంచేస్తే, ఈఎన్‌సీ లేక చీఫ్ ఇంజినీర్ హోదాలో ఉండే అధికారి వాటిని ప్రభుత్వ పెద్దలకు వివరించడం ఆనవాయితీ. కానీ ఇక్కడ ఇందుకు పూర్తి భిన్నంగా జరిగింది. కన్సల్టెంట్లు తాము రూపొందించిన అలైన్‌మెంట్‌ను ప్రభుత్వ సలహాదారుల సమక్షంలో సీఎంకు వివరించారు. మనం సొంత ఇంటి నిర్మాణం కోసం నియమించుకున్న ఇంజినీర్లకు ఎలాగైతే సూచనలు చేస్తామో.. అదే ధంగా సీఎం కన్సల్టింగ్ ఏజెన్సీకి సూచనలు చేస్తున్నారని, ఎక్కడా ఆర్అండ్‌బీ ఇంజినీర్లను భాగస్వాములను చేయడంలేదని చెప్తున్నారు. దీంతో ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారమా.. లేక ముఖ్యమంత్రి సొంత వ్యవహారమా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ట్రిపుల్ ఆర్ విషయంలో ప్రభుత్వం పాటిస్తున్న ఈ గోప్యత అనేక సందేహాలకు తావిస్తున్నది. దీని వెనుక పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయన్న ఆరోపణలకు బలం చేకూరుతున్నది.

**ఔటర్‌ను జ్ఞప్తికి తెస్తున్న ట్రిపుల్ ఆర్**

ప్రస్తుతం ట్రిపుల్ ఆర్ విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి గతంలో ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణం సందర్భంగా జరిగిన అక్రమాలను జ్ఞప్తికి తెస్తున్నది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఔటర్ రింగురోడ్డు.. పెద్దల ప్రయోజనాల కోసం అష్టవంకరలు తిరిగిన విషయం ఇంకా చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఇందులో పెద్ద సంఖ్యలో రైతులు నష్టపోగా, భూములు కొనుగోలు చేసుకున్న పెద్దలు మాత్రం రాత్రికి రాత్రే వందల కోట్లకు పడగలెత్తారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ట్రిపుల్ ఆర్‌ను తమ అనుయాయుల రియల్ ఎస్టేట్ దందా కోసం ఓ గొప్ప అవకాశంగా మలుచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం ఎలైన్‌మెంట్‌కు తుదిరూపం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇంకా అనేక మార్పులు, చేర్పులు జరగాల్సి ఉందని సాక్షాత్తూ అధికారవర్గాలే చెప్తున్నాయి. అది ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం



లేదని, ప్రభుత్వ ఆలోచనలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులు బేరీజు వేసుకొని అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కమిటీ నివేదిక ఇస్తుందని, అనంతరం మార్పులు చే ర్పులు చేసి అలైన్‌మెంట్‌కు తుదిరూపం ఇస్తారని అంటున్నారు. అలైన్‌మెంట్ విషయంలో ప్రభు త్వం ఇస్తున్న లీకులతో రైతులు ఆందోళనలో ఉండగా, రియల్టర్లు మాత్రం అవకాశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు.

**మమ్మల్ని రానివ్వకపోవడం మంచి పరిణామం**

తమను ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టులో భాగస్వాములను చేయకపోవడమే మంచిదని కొందరు ఆర్అండ్‌బీ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం చెప్తున్న విధంగా చేసుకుంటూపోతే ప్రజలనుంచి వ్యతిరేకత రావడమే కాకుండా భవిష్యత్తులో తమ ఉద్యోగాలకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు. అలైన్‌మెంట్‌కు సంబంధించిన వివరాలు సోషల్ మీడియా ద్వారానే తమకు తెలిసిందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీలో కూడా ఎవరున్నారో తమకు సమాచారం

# ఆరోగ్యానికి ఆహార హారం ప్రతి ఒక్కరూ వీటిగురించి తెలుసుకోవాల్సిందే

నాగరికత అన్నది వందల ఏండ్ల సుదీర్ఘకాలంలో ఏర్పడుతుంది. అందులో ఆహారం ఓ సంప్రదాయంగా భాగమైపోతుంది. ఆ ప్రాంతపు వాతావరణం, పంటలు, వ్యక్తుల శరీర తత్వం, జీవనశైలి ఇలా ఆ సమాజంలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగానే ఆహారపు అలవాట్లు ఏర్పడతాయి. భారతీయుల విషయంలోనూ అదే జరిగింది. ఆహారాన్ని ఆకలి తీర్చే సాధనంగానే కాకుండా ఆరోగ్యాన్ని అందించి, ఆయుష్షును పెంచే ఔషధంగా పెద్దలు భావించేవారు. కానీ రుచి కోసమో, సౌలభ్యం కోసమో, వైవిధ్యం కోసమో అంగడిలో ఆహారం వైపు అడుగులు వేయడం మొదలైనప్పటి నుంచి మన అలవాట్లు మారాయి. ఆహారం ఓ ఫ్యాషన్‌గా, జిహ్వాను సంతృప్తి పరిచే వ్యసనంగా, అప్పటికప్పుడు దొరికే ఉత్పత్తిగా మారిపోయింది. ఫలితం మధుమేహం తదితర దీర్ఘకాలిక జబ్బులకు భారత్ ప్రపంచ రాజధానిగా మారుతున్నది. దీని నుంచి బయట పడేందుకు ప్రముఖ ఆహార సంస్థలు కొన్ని ఆహార మార్గదర్శకాలను జారీ చేశాయి. అవి ఆరోగ్యం కోరుకునే ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసినవే. ఒకప్పుడు భారతీయ ఆహారంలో నియమం ఉండేది. పదార్థాలు, సమయాల విషయంలో పరిమితులు ఉండేవి. ఆహారాన్ని ఒక శాస్త్రంగా గౌరవించిన రోజులవి. కాలం మారింది. నచ్చినది తినడమే ఇప్పుడు పద్ధతిగా మారిపోయింది. ఎక్కడ తింటున్నాం, ఏం తింటున్నామన్నది ప్రామాణికత లేని విషయం అయిపోయింది. అవసరాన్ని బట్టి బయట తినడంలో తప్పు లేదు. కొన్ని సందర్భాల్లో తప్పదు కూడా! కానీ ఎప్పుడైతే ప్రపంచీకరణ మొదలైందో మనం తినే ఆహారంలో రంగు, రుచి, వాసన తప్ప లోపల ఇంకేం ఉంటాయో పట్టించుకోని స్థితి ప్రారంభమైంది. ఆహారం ఓ ఔషధం అని కళ్లకద్దుకునే స్థాయి నుంచి అది విషమని తెలిసినా లొట్టలేసుకుని తినే పరిస్థితి ఏర్పడింది. అసలే భారతీయుల జన్యువులు మధుమేహానికీ, గుండె సమస్యలకి త్వరగా లొంగిపోతాయని నివేదికలు చెబుతున్నాయి. వాటిని దూరం చేసుకునే శారీరక శ్రమ ఎలాగూ మనం చేయడం లేదు. కనీసం తీసుకునే ఆహారమైనా సరిగా ఉంటోందా అంటే, అదీ లేదు. దీంతో మధుమేహం, ఊబకాయం, రక్తపోటు, ఫ్యాటీ లివర్ లాంటి సమస్యలు ఇంటింటా కనిపిస్తున్నాయి. ఇవన్నీ ప్రమాద ఘంటికలే! ఒకసారి ఆగి, మన ఆహారపు అలవాట్లను, పొరపాట్లను బేరీజు వేసుకోవాల్సిన సమయమే! అందుకే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషియన్ తో కలిసి ప్రత్యేకంగా భారతీయుల కోసం కొన్ని డైటరీ గైడ్‌లైన్స్ విడుదల చేసింది. 1998లోనే వీటిని రూపొందించినప్పటికీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, ఈమధ్యనే తన సూచనలు ప్రకటించింది. వాటి సారాంశమిదే!సరైన ఆహారం తీసుకోకపోవడం ఒకవైపు పోషకాహార లోపానికీ, మరోవైపు ఊబకాయానికీ దారితీస్తున్నది. చక్కెర, కొవ్వు శాతం ఎక్కువగా ఉండే ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవడం ఇందుకు ఓ ముఖ్య కారణం. ఆకర్షణీయమైన ప్రకటనలు, అందుబాటు ధరలతో ఈ తరహా ఉత్పత్తులు పోషకాహారం కంటే తేలికగా, చవకగా లభించేస్తున్నాయి. ఇవి పిల్లల, పెద్దల ఆరోగ్యం మీద దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఓ అంచనా ప్రకారం 56.4% అనారోగ్యాలు, అసంబద్ధ ఆహారపు అలవాట్ల వల్లే కలుగుతున్నాయి. 'సరైన ఆహారం, మంచి వ్యాయామం చేస్తే కనుక గుండె సమస్యలు, రక్తపోటును అదుపులో ఉంచుకోవడమే కాకుండా మధుమేహాన్ని 80 శాతం వరకు నివారించగలం' సంయుక్తంగా విడుదల చేసిన గైడ్‌లైన్స్ ముందుమాట సారాంశం. ఇక ఈ సూచికలో కనిపించే 17 మార్గదర్శకాలు కూడా ఇంతే కరాఖండిగా, మన రోజువారీ ఆహారపు అలవాట్లలో రావాల్సిన మార్పులను సూచిస్తున్నాయి.



**వైవిధ్యమే ఆరోగ్యం**

ఆహారంలో తెల్లటి అన్నం ఉంటే సరిపోదు. చపాతీ తింటే ఆరోగ్యం అనుకుంటూ మూడు పూటలా రోటీ తింటే చాలదు. ఆహారంలో వైవిధ్యం ఉన్నప్పుడే శక్తినిచ్చే కేలరీలు, దృఢత్వాన్నిచ్చే మాంసకృత్తులు, జీవక్రియలకు సాయపడే ఖనిజాలు, అవయవాలకు అండగా నిలిచే విటమిన్లు, జీర్ణవ్యవస్థను నడిపించే పీచుపదార్థాలు అన్నీ మనకు అందుతాయి. అది జరగాలి అంటే మనం తీసుకుంటున్న ఆహారంలో తృణ ధాన్యాలు (బియ్యం వంటివి), కూరగాయలు, పండ్లు, కాయధాన్యాలు (కందిపప్పు వగైరా), పాలపదార్థాలు, కొవ్వు పదార్థాలు, పప్పులు (బాదం లాంటివి), దుంపలు, నూనెలు ఇలా అన్నీ ఉండాలి. ఇక్కడో చిక్కు ఉంది. ఇవన్నీ మన ఆహారంలో ఉంటే చాలు అనుకోవడానికి లేదు. మన ఆహారంలో కాయగూరలు, పండ్ల శాతం ఎక్కువ ఉండాలి. ఆ తర్వాత తృణధాన్యాలు, కాయధాన్యాలు, పాలపదార్థాలు, పప్పులు, కొవ్వు పదార్థాలు ఈ ప్రాధాన్యక్రమంలో తగ్గుతూ రావాలి.

**ఆ వెయ్యి రోజులూ కీలకం!**

శిశువు తల్లి కడుపులో ఉన్న తొమ్మిది నెలలు (270 రోజులు), ఆ తర్వాత తన ఎదుగుదలలో కీలకమైన రెండేళ్లు (365o365) ఈ వెయ్యి రోజులూ అటు శిశువుకీ, తల్లికీ కీలకం అంటున్నదీ నివేదిక. దీనికోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోమని సూచిస్తున్నది. గర్భిణులు తగిన పోషకాహారం తీసుకోవాలి. ఇలా తింటున్నప్పుడు తన కడుపులో ఎదుగుతున్న శిశువు బరువుతో కలిపి 10 నుంచి 12 కిలోలు పెరగడం ఓ ఆరోగ్యకరమైన సూచన. ఈ సమయంలో ఫోలిక్ యాసిడ్, డి-విటమిన్ వంటివి కూడా తగినంత అందేలా చూసుకోవాలి. సి-విటమిన్ ఇచ్చే పండ్లు, ఆకుకూరలు, పప్పులతో పాటుగా కాస్త సూర్యరశ్మి తగిలేలా చూసుకోవడం, తగినంత నడక అవసరం. సమృద్ధిగా తినమన్నారు కదా అని కూల్‌డ్రింకులు, కాఫీటీలు, జంక్ ఫుడ్ తీసుకుంటే మాత్రం గర్భిణికి దీర్ఘకాలిక సమస్యలు రావడంతో పాటు శిశువు మీద కూడా ప్రభావం పడుతుంది. చూలాలుగా ఉన్నప్పుడు పొగాకు, మద్యంతో పాటు విపరీతమైన చక్కెర, ఉప్పు ఉన్న పదార్థాలు తినడం తగ్గించుకోవాలి.

**పాలు పట్టడం:** బిడ్డ పుట్టిన దగ్గరి నుంచీ ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే పట్టించాలి. ఆ సమయంలో శిశువు ఎదుగుదలకు కావల్సిన సహజ పోషకాలు ఉండే బలవర్ధకమైన ఆహారం అది. తల్లీబిడ్డల అనుబంధానికీ, ప్రసవం తర్వాత వచ్చే మానసిక శారీరక సమస్యలు తగ్గుముఖం పట్టేందుకు ఈ చర్య చాలా ఉపయోగపడుతుంది.

**ఆర్నెల్ల తర్వాత**: ఆరు మాసాలు దాటిన శిశువుకి తల్లిపాల నుంచి అందే బలం సరిపోదు. అందుకని ఉడికించిన ఆహారాన్ని అందించాలి. వీటిలో ఉప్పు, చక్కెర శాతం తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం పోషకాలు పుష్కలంగా ఉండే పప్పులు, పాలు, పండ్లు, మినుములు, గుడ్లలాంటివి ఎంచుకోవాలి. చిక్కటి జావ, ఉడికించిన బంగాళదుంప, యాపిల్ గుజ్జు అందించాలి. పెరుగుతున్న నెలలతోపాటు ఆహారపు మోతాదును పెంచాలి. ఒక వారానికి సరిపడా చార్ట్ వేసుకుని ఏ రోజు ఏం పెట్టాలి అని నిర్ణయించుకుంటే, పిల్లలకు సమతుల ఆహారం అందించడం తేలిక అవుతుంది. మొలకెత్తిన ధాన్యం గింజలను పొడి చేసి పెట్టడం కూడా చాలా ఉపయోగపడుతుంది. పాలకూర, క్యారెట్, గుడ్డు, చేప, గుమ్మడికాయ, అరటిపండు, పెరుగు లాంటివన్నీ పిల్లల ఆహారంలో చేర్చాలి. అయితే వీటి తయారీలో శుభ్రత చాలా అవసరం. ఎందుకంటే పిల్లల్లో జీర్ణశక్తి బలహీనంగా ఉంటుంది కాబట్టి త్వరగా వాంతులు, విరేచనాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ అనే మాటలు ఈ మధ్య కాలంలో అందరికీ పరిచయం అయిపోయాయి. ఇవి ఫ్యాటీ యాసిడ్స్‌లో భాగం. నూనె, గింజలు, పాలు, నెయ్యి లాంటి ఆహారం నుంచి ఫ్యాటీ యాసిడ్స్ మనకు అందుతాయి. మన ఒంట్లో హార్మోనుల పనితీరుకు, కణజాలానికి%ొ% ఆఖరికి జన్యు నిర్మాణానికి ఇవి చాలా కీలకం. ఫ్యాటీ యాసిడ్స్‌లో చాలా రకాలు ఉంటాయి. వాటిలో శాచురేటెడ్ ఫ్యాట్స్, ట్రాన్స్ ఫ్యాట్స్ లాంటివి ప్రమాదకరం అని మనం వింటూనే వస్తున్నాం. ఒంటికి ఉపయోగపడే స్థాయిలో, రీతిలో ఫ్యాటీ యాసిడ్స్ మనకు అందాలంటే రిఫైన్డ్ నూనెలని వీలైనంత తక్కువగా వాడమని ఈ మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. దీని బదులుగా నువ్వుల లాంటి నూనె గింజలను, వేరుశనగ పప్పులతో చేసిన పేస్ట్ లాంటివి వాడితే వంటలో నూనె అవసరం తగ్గిపోతుంది. సోయాబీన్స్, గుడ్లు, చేపలు, వాల్ నట్స్, నెయ్యి, పాలలాంటి వాటి ద్వారా కావల్సిన ఫ్యాటీ యాసిడ్స్ అందుతాయి. ఇక కంటికి కనిపించే కొవ్వును 'విజిబుల్ ఫ్యాట్' అంటారు. వంటకాల్లో పోసే నూనె ఇందుకు ఉదాహరణ. ఇవి రోజుకు 30 గ్రాములకు మించికూడదని ఈ నివేదిక సూచిస్తున్నది. కూరల్లో రిఫైన్డ్ ఆయిల్ వాడకం వల్ల మరో సమస్య కూడా ఉంది. అవి నిలవ ఉండేందుకు, పారదర్శకంగా మారేందుకు, రుచి పెరిగేందుకు నానారకాల రసాయనాలు కలపడంతో పాటు%ొ% విపరీతంగా శుద్ధి చేస్తారు. ఇలా శుద్ధి చేసేటప్పుడు వాటిలో సహజంగా ఉండే పోషకాలు సైతం నశించిపోతాయి. దీనర్థం మనం వాడే రిఫైన్డ్ ఆయిల్ కేవలం ఓ ఇంధనంలా పనిచేస్తున్నదనే! ఇక అదే నూనెను పదేపదే వేడి చేస్తే జరిగే హాని గురించి తల్చుకుంటేనే భయం వేస్తుంది. ఇక్కడ మరో విషయం చెప్పుకోవాలి. బయట ఆహారాన్ని వండేందుకు వనస్పతిని ఎక్కువగా వాడుతుంటారు. ఈ వనస్పతిని రూపొందించేందుకు హైడ్రోజనేషన్ అనే ప్రక్రియను వాడతారు. అది కూడా ప్రమాదకరమే. ఇక ఇళ్ల నుంచి హొటళ్ల వరకు చాలాచోట్ల వినియోగించే పామ్ ఆయిల్ అన్ని నూనెల్లోకి ప్రమాదకరం అనే హెచ్చరిక కూడా వినిపిస్తున్నదీ నివేదిక.

## బొగ్గు గనిలో భారీ పేలుడు 30 మంది మృతి పలువురికి గాయాలు



తూర్పు ఇరాన్ లోని బొగ్గు గనిలో మీథేన్ గ్యాస్ లీకై భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 30 మంది మరణించగా, మరో 17 మంది గాయపడినట్లు అక్కడి మీడియా తెలిపింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు ఆగ్నేయంగా 535 మైళ్ల దూరంలో ఉన్న తబాస్ బొగ్గు గనిలో శనివారం అర్ధరాత్రి ఈ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అధికారులు అత్యవసర సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపినట్లు తెలిపారు. శనివారం రాత్రి పేలుడు సంభవించిన సమయంలో దాదాపు 70 మంది అక్కడ పనిచేస్తున్నారని వెల్లడించారు. చమురు ఉత్పత్తి చేసే ఇరాన్‌లో అనేక ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇరాన్ సంవత్సరానికి 3.5 మిలియన్ టన్నుల బొగ్గును వినియోగిస్తుంది.

**దర్యాప్తునకు ఆదేశం**

శనివారం రాత్రి అకస్మాత్తుగా గ్యాస్ లీక్ పేలుడు సంభవించిందని అక్కడి మీడియా తెలిపింది. పేలుడు నేపథ్యంలో గాయపడిన 28 మందిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని స్టేట్ టీవీ తెలిపింది. గనిలో చిక్కుకున్న మరికొంత మందిని వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఇదే సమయంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కోసం న్యూయార్క్ వెళ్లడానికి సిద్ధమైన ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ చిక్కుకున్న వారిని రక్షించడానికి, వారి కుటుంబాలకు సహాయం చేయడానికి అన్ని ప్రయత్నాలను చేయాలని ఆదేశించారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

**గతంలో కూడా**

ఇరాన్ మైనింగ్ పరిశ్రమకు ఇది మొదటి విపత్తు కాదని చెప్పవచ్చు. ఎందుకంటే 2013లో రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన మైనింగ్ ప్రమాదాల్లో పదకొండు మంది కార్మికులు మరణించారు. 2009లో పలు ఘటనల్లో 20 మంది కార్మికులు చనిపోయారు. 2017లో బొగ్గు గని పేలుడులో 42 మంది మృతి చెందారు. ఈ మరణాలు తరచుగా జరగుతుండటం పట్ల అక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేలవమైన భద్రతా ప్రమాణాలు, మైనింగ్ ప్రాంతాలలో అత్యవసర సేవలు లేకపోవడం వల్లనే ఇలా జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరుతున్నారు. అనేక ఏళ్లుగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని అంటున్నారు.

## పీఎస్‌లో వైఎస్ జగన్‌పై ఫిర్యాదు



తిరుపతి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగించినట్లు నిర్ధారణ కావడంతో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు హైకోర్టు న్యాయవాదీ కె.కరుణ్ సాగర్ వెల్లడించారు. గత టీటీడీ పాలక మండలి చైర్మన్‌తోపాటు సభ్యులపై సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో న్యాయవాదీ కె.కరుణ్ సాగర్ మాట్లాడుతూ.. ఆ దేవదేవుడి ప్రసాదం లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినిగియోగించినట్లు నివేదికలు స్పష్టం చేయడంతో తాను తీవ్రంగా కలత చెందినట్లు తెలిపారు. ఇది ఒక విధంగా హిందువుల మనోభావాల మీద జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇది గత ప్రభుత్వ కుట్రలో ఒక భాగమన్నారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదంగా అందించే లడ్డూ దైవత్వానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. పవిత్రతోపాటు నాణ్యతలో తిరుమల లడ్డూ ప్రపంచ ప్రసిద్ధి పొందిందని కరుణ్ సాగర్ గుర్తు చేశారు. తిరుమల వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని తాను అత్యంత గౌరవిస్తానని తెలిపారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి శతాబ్దాల ఘన చరిత్ర ఉందన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం లేకుండా స్వామి వారి దర్శనం అసంపూర్తిగా ఉంటుందని పోలీసులకు చేసిన ఫిర్యాదులో న్యాయవాది కరుణ్ సాగర్ పేర్కొన్నారు. ఇక తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు వాడినట్లు ఎన్‌డీడీబీ నిర్ధారించడంతో హిందు సేన సమితి అధ్యక్షుడు సూర్జిత్ సింగ్ యాదవ్ స్పందించారు. ఈ అంశంపై శనివారం సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఇదే అంశంపై విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు రామ్ సింగ్ సైతం స్పందించారు. ఈ అంశంపై వెంటనే విచారణ జరిపాలన్నారు. అందులో ఎవరెవరి ప్రమేయం ఉందో వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మీకు ఈ సమస్యలు ఉన్నాయా అయితే గ్రీన్ టీ అస్సలు తాగొద్దు



ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్తుంటారు. మంచి ఆహారం, వ్యాయామం చేస్తూ పుష్టిగా ఉండాలని అంటుంటారు. అందుకే చాలా మంది తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు గ్రీన్ టీ తాగుతుంటారు. గ్రీన్ టీలో అద్భుత గుణాలు ఉండడం వల్ల దాన్ని తాగేందుకు ఆరోగ్య ప్రియులు ఇష్టపడుతుంటారు. అయితే గ్రీన్ టీ ఎక్కువ మ్నోతాదులో సేవించడం మంచిది కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకే దాన్ని తాగాలని చెప్తున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఊబకాయం ఉన్నవారు అతిగా తాగొద్దు..**

ఈ రోజుల్లో చాలా మంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఈ సమస్య వేధిస్తోంది. అయితే అధిక బరువు నుంచి బయటపడేందుకు చాలా మంది గ్రీన్ టీ తాగుతారు. దీన్ని సేవించడం ద్వారా త్వరగా బరువు తగ్గుతామని వారు భావిస్తారు. అందుకు ఈ పానీయాన్ని ఎక్కువగా ఇష్టపడతారు. అయితే ఇలాంటి వారు రోజుకు రెండుకు మించి ఎక్కువ కప్పులు తాగితే అనర్థమే అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బరువు నిదానంగా తగ్గేందుకు ప్రయత్నించాలని, గ్రీన్ టీ అతిగా తాగితే కొత్త సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెప్తున్నారు.

**కాలేయ సమస్యలు తలెత్తే ప్రమాదం..**

గ్రీన్ టీలో అద్భుత గుణాల వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, చక్కెర వ్యాధి అదుపులో ఉంటుందని చాలా మంది భావిస్తారు. అలాగే శరీరంలోని చెడు కొవ్వును ఇది తగ్గిస్తుందని నమ్ముతుంటారు. దీన్ని వల్ల మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి కదా అని అతిగా తాగితే మాత్రం ప్రమాదమే అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గ్రీన్ టీ విపరీతంగా సేవిస్తే లివర్ సమస్యలు వస్తాయని చెప్తున్నారు. గ్రీన్ టీలో ఉండే కాటెచిన్స్ ముఖ్యంగా ఎపిగల్లో కాటెచిన్ గాలెట్ కాలేయాన్ని ప్రభావితం చేస్తుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఇంతకు ముందే కాలేయ సమస్యలు ఉన్నవారు అస్సలు ఏమాత్రం ఈ పానీయాన్ని సేవించడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇలాంటి వారు పొరపాటున కూడా తాగొద్దని హెచ్చరిస్తున్నారు. ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు సైతం డాక్టర్లను సంప్రదించిన తర్వాతే తాగాలని సూచిస్తున్నారు. ఆరోగ్యం కోసం చాలా మంది ప్రత్యేకమైన డైట్ ఫాలో అవుతారు. అలాగే వ్యాయామాలూ చేస్తుంటారు. అయితే ఏది చేసినా మితంగానే చేయాలని నిపుణులు చెప్తున్నారు. లేకుంటే ఆరోగ్యానికి బదులు అనారోగ్య సమస్యలు తలెత్తి మ్నెత్తానికే తేడా కొట్టే ప్రమాదం ఉందని చెప్తున్నారు.

## కోడిగుడ్లు అధికంగా తినే వారికి హెచ్చరిక ఈ విషయాలు తెలుసుకోకపోతే అంతే



ఇంటర్నెట్ డెస్క్: కోడిగుడ్లు ఆరోగ్యానికి చాలా మంచిది. అవి మన శరీరానికి కావాల్సిన పోషకాలు, విటమిన్లు అందించి పుష్టిగా ఉండేందుకు దోహదపడతాయి. ప్రభుత్వాలు కూడా రోజుకు ఒక గుడ్డు తినాలంటూ పెద్దఎత్తున ప్రచారాలు సైతం చేస్తున్నాయి. గుడ్లు తినడం ద్వారా మన శరీరానికి తగినంత ప్రోటీన్ అందుతుంది. అయితే కోడిగుడ్లు మంచిది కదా అని అతిగా తింటే మాత్రం తిప్పలు తప్పవని డైటీషియన్లు హెచ్చరిస్తున్నారు. మన అనారోగ్య సమస్యలు, చేసే పనులను బట్టి తగినన్ని మాత్రమే తినాలని చెప్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆరోగ్యంగా ఉన్న వారు ఎన్ని గుడ్లు తినొచ్చంటే..**

సాధారణంగా ఒక పూర్తి గుడ్డును తింటే మన శరీరానికి 13గ్రాముల ప్రోటీన్ అందుతుంది. అలాగే తెల్లసొన మాత్రమే తింటే 6గ్రాముల ప్రోటీన్ అందుతుంది. దీని ద్వారా శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు లభించమే కాకుండా, అనేక వ్యాధుల బారి నుంచి రక్షించబడతాం. అయితే వీటిని అధికంగా తీసుకోవడం ఏ మాత్రం మంచిది కాదని వైద్యులు చెప్తున్నారు. ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి వారానికి కేవలం ఏడు నుంచి పది గుడ్లు తినొచ్చని, అంతకు మించి తినొద్దని చెప్తున్నారు.

శారీరక శ్రమ చేసే వారు ఎన్ని గుడ్లు తినొచ్చంటే..

ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు ఒక గుడ్డు తింటే సరిపోతుంది. అయితే ఇదే సూత్రం వ్యాయామం చేసేవారు, అథ్లెట్‌లకు వర్తించదు. వారు ఎక్కువగా శారీరక శ్రమ చేస్తారు కాబట్టి సాధారణ వ్యక్తుల కంటే వారికి పోషకాహారం అధికంగా అవసరం అవుతుంది. అలాంటి వారు రోజుకు నాలుగు నుంచి ఐదు గుడ్లు వరకూ తినొచ్చని వైద్యులు చెప్తున్నారు. కోడిగుడ్డు మన శరీరంలోని మంచి కొలెస్ట్రాల్‌ను ప్రోత్సహిస్తుంది. అలాగని ఇష్టం వచ్చినన్ని గుడ్లు తినకూడదని చెప్తున్నారు.

# చొరవ చూపండి

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించండి మోదీని కోరిన అమెరికా అధ్యక్షుడు బైడెన్

### భద్రత, సాంకేతికత, ఆర్థిక అంశాలపై ఇరువురు నేతల ద్వైపాక్షిక చర్చలు

### ఇండో-పసిఫిక్ రీజియన్‌పైనా..

### భారత్-అమెరికా బంధం దృఢమైనది: బైడెన్

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించాలని మోదీని కోరిన బైడెన్



రెండేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాల్సిన అవసరం ఉందని, దీనికి భారత్ చొరవ చూపాలని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కోరారు. మోదీ-బైడెన్ మధ్య శనివారం జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా.. ఇరువురు నేతలు పలు అంశాలపై మాట్లాడారు. బైడెన్ తన స్వస్థలం విల్మింగ్టన్(వాషింగ్టన్‌కు 170 కిలోమీటర్ల దూరం)లో క్వాడ్ నాయకుల భేటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం ఫిలడెల్ఫియా చేరుకున్న భారత ప్రధాని మోదీకి.. భారతీయ-అమెరికన్ల నుంచి ఘన స్వాగతం లభించింది. అక్కడి నుంచి ఆయన నేరుగా విల్మింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆయనను ఆప్యాయంగా కౌగిలించుకుని, ఆహ్వానించారు. విల్మింగ్టన్‌లో క్వాడ్ నేతల సమావేశానికి ముందు.. మోదీ-బైడెన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని గురించి బైడెన్ ప్రస్తావించారు. యుద్ధాన్ని నిలువరించే అంశంపై భారత్ చొరవ తీసుకోవాలని ఆయన మోదీని కోరారు.ప్రధాని మోదీ కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో తన ఇటీవలి భేటీ గురించి బైడెన్‌కు వివరించారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో చైనా చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించారని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివాన్ వెల్లడించారు. ఇరువురు నేతలు భద్రత, సాంకేతికత, ఆర్థిక అంశాలపై చర్చించినట్లు తెలిపారు. భారత్ కొనుగోలు చేయనున్న 31 ప్రిడేటర్ డ్రోన్లపైనా ఒప్పందాలు కుదిరినట్లు సమాచారం. అంతరిక్ష రంగంలో సహకారం.. ఇతర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించారు.మోదీ కూడా తమ ద్వైపాక్షిక చర్చలు భారత పౌరులు, ప్రపంచ మేలు కోసం ఉద్దేశించినవని ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు జరిగినట్లు తెలిపారు. కాగా.. ఆదివారం ఉదయం మోదీ న్యూయార్క్ చేరుకుంటారు. అక్కడ లాంగ్ ఐలాండ్‌లో 'మోదీ అండ్ యూఎస్' పేరుతో భారతీయ అమెరికన్లు నాసౌ వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారు.ఈ కార్యక్రమానికి 14 వేల మంది హాజరవుతారని అంచనా. మోదీ తన అమెరికా పర్యటనలో భాగంగా సోమవారం ఐరాస సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పలు అమెరికా సంస్థలు, కంపెనీలకు సీఈవోలుగా ఉన్న భారత సంతతి అమెరికన్లతో ఆయన సమావేశమై.. కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్ల రంగంపై చర్చించే అవకాశాలున్నాయి.

## మోదీ టార్గెట్‌గా కేజ్రీవాల్ భారీ వ్యూహం..

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత కేజ్రీవాల్ దేశ రాజకీయాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. సీఎం పదవికి రాజీనామా తర్వాత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఏర్పాటుచేసిన జనతా అదాలత్‌లో తొలిసారి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాత రోజులను గుర్తుచేసుకున్న కేజ్రీవాల్ ప్రజల మధ్య ఉండటం సంతోషంగా ఉందన్నారు. 2011 జన్‌లోక్‌పాల్ బిల్లు కోసం చేపట్టిన ఉద్యమాన్ని గుర్తుచేసుకున్నారు. స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద అవినీతి వ్యతిరేక ఉద్యమం ఏప్రిల్ 4, 2011న జంతర్ మంతర్‌లోనే ప్రారంభమైందన్నారు. అప్పటి ప్రభుత్వం అహంకారంతో తమ మాట వినలేదని, ఎన్నికల్లో చూపిస్తామంటూ సవాల్ విసిరారని తెలిపారు. తాము ఎన్నికల్లో పోటీ చేసి ఢిల్లీలో తొలిసారి ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని కేజ్రీవాల్ తెలిపారు. ఎన్నికల్లో నిజాయితీగా పోరాడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. గత పదేళ్లుగా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పదేళ్లుగా నిజాయితీగా ప్రభుత్వాన్ని నడుపుతున్నామని తెలిపారు. ప్రధాని మోదీ తమపైమ కుట్ర పన్ని పార్టీ నేతలను జైల్లో పెట్టించారని ఆరోపించారు.గర్భాశయ క్యాన్సర్ విషయంలో ప్రధాని మోదీ కీలక ప్రకటన.

**మోదీ టార్గెట్‌గా..**

అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగం చూస్తే ఆయన ప్రధాని మోదీని టార్గెట్ చేశారనే విషయం స్పష్టమవుతోంది. తనపై ప్రధాని మోదీ కుట్ర చేశారని చెప్పడం దీనిలో భాగంగానే చూడాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ద్వారా దేశ రాజకీయాల్లోనూ తన సత్తా చాటేందుకు కేజ్రీవాల్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. దీనికోసమే సీఎం పదవికి రాజీనామా చేశారనే చర్చ జరుగుతోంది. సీఎంగా ఉంటే ప్రభుత్వ నిర్వహణలో బిజీగా ఉండాల్సి వస్తోంది. పార్టీ వ్యవహారాలను పట్టించుకోవడానికి తక్కువ సమయం ఉంటుంది. ఈ నేపథ్యంలో సీఎంగా రాజీనామా చేస్తే పార్టీ కోసం ఎక్కువ సమయం కేటాయించడంతో పాటు.. ప్రజల్లో ఎక్కువుగా ఉండొచ్చనే ఆలోచనతోనే కేజ్రీవాల్ ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఆయన పాదయాత్రను నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఢిల్లీ ఎన్నికల తర్వాత దేశ వ్యాప్తంగా కేజ్రీవాల్ ఓ భారీ యాత్రను చేపట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రధాని మోదీ వైఫల్యాలను లేవనెత్తడంతో పాటు.. బీజేపీ వ్యతిరేకులను ఐక్యం చేసేందుకు కేజ్రీవాల్ ఓ భారీ వ్యూహం రూపొందించారనే చర్చ జరుగుతోంది. జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన సభను తొలి అడుగుగా పేర్కొంటున్నారు.నూతన వైమానిక దళాధిపతిగా ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్.



**బీజేపీపై వ్యతిరేకత నేపథ్యంలో..**

దేశ వ్యాప్తంగా బీజేపీపై వ్యతిరేకత పెరుగుతుందన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. ఆప్‌ను దేశ వ్యాప్తంగా మరింత బలంగా విస్తరించాలనే ప్లాన్‌లో కేజ్రీవాల్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆప్ బలపడితే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి దేశ వ్యాప్తంగా పోటీచేసినా.. పొత్తులో భాగంగా ఎక్కువ సీట్లు దక్కించుకోవచ్చనే ఆలోచనలో ఆప్ కన్వీనర్ ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్లబోతున్నారనేది త్వరలోనే క్లారిటీ రానుంది.

## 20 మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీకి కేటీఆర్ ఏం చేయబోతున్నారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. తనతో పాటు 20 మంది పార్టీ ఎమ్మెల్యేలు, పలువురు కీలక నేతలను కూడా కేటీఆర్ తీసుకెళ్తున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వీరంతా హస్తినకు బయల్దేరి వెళ్లనున్నారు. కేటీఆర్ పర్యటన తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ మంత్రి వెళ్తున్నారు సరే.. మిగిలిన 20 మంది ఎమ్మెల్యేలు ఎందుకు..? ఢిల్లీ వేదికగా ఏం చేయబోతున్నారు..? అనేదానిపై పార్టీ శ్రేణుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏదైనా కీలక పరిణామం ఏమైనా జరుగుతుందా..? లేకుంటే మరేమైనా ఉంటుందా..? అని గులాబీ నేతలు గుసగుసలాడుకుంటున్న పరిస్థితి.దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత (%మీాజ ఖుజఊష్ఘు%) ఇరుక్కుని.. అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టు, రౌస్ అవెన్యూ కోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించినప్పటికీ అన్ని చోట్లా ఎదురు దెబ్బలే తగిలాయి. మరోవైపు.. చెల్లిని జైలు నుంచి బయటికి తీసుకురావడానికి కేటీఆర్ చేయని ప్రయత్నం లేదు. అయినప్పటికీ ఏదీ వర్కవుట్ కావట్లేదు. ఆగస్టు-27న సుప్రీంకోర్టులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన బృందంతో ఢిల్లీకి



పయనమవుతున్నారు. ఈసారి తప్పకుండా బెయిల్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది బీఆర్ఎస్. ఎందుకంటే లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాలకు బెయిల్ రావడంతో.. గులాబీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. కాగా.. జులై-01న కవితకు బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించగా.. సుప్రీంకోర్టు తలుపు తట్టారు కవిత. పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఆగస్టు-27వ తేదీకి తుది తీర్పు వాయిదా వేయడం జరిగింది. కచ్చితంగా కవితకు బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ ఆశిస్తోంది.

**కేటీఆర్ ఏం చేయబోతున్నారు..?**



కవితకు బెయిల్ రాని పక్షంలో ఎమ్మెల్యేలతో కలిసి.. కేటీఆర్ ఢిల్లీ వేదికగా ధర్నా చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అందుకే తనతో పాటు 20 మంది ఎమ్మెల్యేలను హస్తినకు తీసుకెళు_న్నారని చర్చ జరుగుతోంది. ఎందుకంటే.. లిక్కర్ స్కామ్ కేసులో పలువురు అప్రూవర్లుగా మారగా.. మరికొందరికి బెయిల్ వచ్చింది. కవిత మాత్రం మార్చి-15న అరెస్టయ్యి నాటి నుంచీ తీహార్ జైల్లోనే ఉన్నారు. రేపు ఒకవేళ బెయిల్ రాని పక్షంలో.. అందరికీ బెయిల్ ఇచ్చి.. కవితకు మాత్రమే ఎందుకు ఇవ్వట్లేదు..? ఎందుకీ వైఖరి..? అని సీబీఐ, ఈడీ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నాకు దిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు.. కవిత అనారోగ్యం కూడా ఉండటంతో బెయిల్ ఇవ్వొచ్చని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.

## తెలంగాణ రాజకీయాల్లో ఊహించని పరిణామం మళ్లీ టీడీపీలోకి కీలక నేత!

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. తెలుగుదేశం పుట్టి, పెరిగిన గడ్డ తెలంగాణ కావడంతో పార్టీని బలోపేతం చేయడంతో పాటు అధికారంలోకి రావడమే నెక్ట్స్ టార్గెట్‌గా సీబీఎన్ దూసుకెళ్తున్నారు..! ఈ క్రమంలోనే ప్రతి 15 రోజులకోసారి ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నేతలు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఓ వైపు పార్టీ బలోపేతానికి వ్యూహ రచన చేస్తూనే.. మరోవైపు పార్టీలో చేరికలపైనా దృష్టి పెట్టారు బాబు. ఆ మధ్య సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పసుపు కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నారనే చర్చ పెద్ద ఎత్తున నడిచిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియట్లేదు కానీ.. తాజాగా ఓ సీనియర్ నేత, మాజీ మంత్రి సైకిలెక్కడానికి సర్వం సిద్ధం చేసుకున్నారనే చర్చ తెలంగాణ రాజకీయాల్లో గట్టిగా నడుస్తోంది.

**ఇదిగో.. ఈయనే!**

టీడీపీలో చేరడానికి సిద్ధంగా ఉన్న సీనియర్ మరెవరో కాదండోయ్ బాబు మోహన్ (%ఢుఎబ వీశీష్ఘుఅ%). సినిమాల్లో, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. కొద్దిరోజులుగా రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. అభిమానులు, అనుచరుల కోరిక మేరకు మళ్లీ యాక్టివ్ కావాలని.. అది కూడా తనకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన తెలుగుదేశంలో చేరి సత్తా చూపించడానికి సిద్ధమవుతున్నారట. ఈ క్రమంలోనే ఆదివారం





నాడు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు విచ్చేసిన నారా చంద్రబాబును బాబు మోహన్ కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినప్పుడు, టీడీపీలో ఉన్నప్పుడున్న రాజకీయ పరిణామాలను గుర్తు చేసుకుని ఆయన చాలా ఎమోషనల్ అయ్యారట. అన్నీ అనుకున్నట్లు జరిగితే అతి త్వరలోనే బాబు సమక్షంలోనే పసుపు కండువా కప్పుకుంటారని తెలియవచ్చింది. అధినేత ఈసారి ట్రస్ట్ భవన్‌కు వచ్చే సమయానికి పార్టీలో చేరికకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారనే చర్చ కూడా నడుస్తోంది. ఇదే విషయాన్ని బాబు మోహన్ అనుచరులు, వీరాభిమానులు సైతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. ఇదే జరిగితే ఊహించని పరిణామమే.

**టీడీపీతోనే మొదలై..!**

ఉమ్మడి ఖమ్మం జిల్లా బీరోలులో జన్మించిన బాబు మోహన్.. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే సినిమాలపై ఉన్న ఆసక్తితో రాజీనామా చేసి హైదరాబాద్‌కు వచ్చేశారు. 'ఈప్రశ్నకు బదులేదీ'లో తొలిసారి నటించి ఔరా అనిపించారు. ఆ తర్వాత 'మామగారు' చిత్రంలో యాచకుడి పాత్రలో హాస్యనటుడిగా నటించి మెప్పించి.. మంచి పేరు, గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది.. వరుస అవకాశాలతో స్టార్ కమెడియన్ అయ్యారు. చిన్నప్పట్నుంచీ నందమూరి తారకరామారావు (%చీ=%)కు వీరాభిమాని అయిన బాబు మోహన్.. టీడీపీతో రాజకీయ అరంగేట్రం చేశారు. తొలిసారి మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. అంతేకాదు.. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కూడా పదవి దక్కించుకున్నారు. ఆ తర్వాత 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసిన దామోదర్ రాజనర్సింహా చేతిలో ఓటమిపాలయ్యారు. అప్పుడున్న రాజకీయ పరిస్థితుల రీత్యా.. టీడీపీకి గుడ్ బై చెప్పి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 2014లో ఇదే ఆందోల్ నుంచి పోటీచేసి రాజనర్సింహాపై 3,291 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

**అటు తిరిగి.. ఇటు తిరిగి!**

2018 ఎన్నికల్లో గులాబీ పార్టీ టికెట్ ఇవ్వకపోయే సరికి కారు దిగేసి కాషాయ పార్టీలో చేరిపోయారు. బీజేపీ తరఫున ఆందోల్ నుంచి పోటీచేసి బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ చేతిలో ఘోరంగా ఓడిపోయారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. మూడో స్థానానికి అది కూడా 2,404 ఓట్లకే పరిమితం కావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత బీజేపీ హైకమాండ్‌తో పడకపోవడం, 2023 ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడంతో 2023 ఫిబ్రవరి-07న పార్టీకి రాజీనామా చేసి.. మరోవైపు పార్టీలో చేరికలపైనా దృష్టి పెట్టారు బాబు. ఆ మధ్య సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పసుపు కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నారనే చర్చ పెద్ద ఎత్తున నడిచిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. మార్చి-04న కేఏపాల్ సమక్షంలో ప్రజాశాంతి పార్టీలో చేరారు. కొద్దిరోజులు పార్టీ తరఫున హడావుడి చేసిన బాబు మోహన్ ఆ తర్వాత అడ్రస్ లేకుండా పోయి.. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ప్రత్యక్షమయ్యారు. చూశారుగా.. అటు టీడీపీతో మొదలై బీఆర్ఎస్, బీజేపీ, ప్రజాశాంతి పార్టీల మీదుగా తిరిగి తెలుగుదేశంలోకే వచ్చి చేరుకోబోతున్నారన్న మాట.



ఒకవేళ ఈ చేరిక నిజమైతే ఈయనకు ఏమైనా కీలక పదవి దక్కే అవకాశం ఉందా..? లేదా అనేది చూడాలి మరి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com